# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ మంగళవారం, 26 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 27 పేజీలు 08 వెల : 6/-




# ఆక్స్‌ఫర్డ్ లా ఓయూ!

- విశ్వవిద్యాలయం పూర్వ వైభవానికి కృషి చేద్దాం
- ఓయూ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- డిసెంబర్ లో ఆర్ట్స్ కాలేజీ ఎదుట సభ పెట్టండి
- ఓయూ తెలంగాణ మధ్య విడదీయలేని సంబంధం ఉందన్న సీఎం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :


ఉస్మానియా యూనివర్సిటీని ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫోర్డ్ స్థాయిలో అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. సోమవారం విశ్వవిద్యాలయంలో రూ.90 కోట్లతో నిర్మించిన దుందుభి, బీమా వసతి భవనాలను ప్రారంభించిన ఆయన అనంతరం డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కాలేజీ ఠాగూర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడారు. ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయం తరహాలో సకల వసతులు సమకూర్చేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అందుకోసం యూనివర్సిటీకి చెందిన పలువురు సభ్యులుగా నిపుణుల కమిటీని వేయాలని సూచించారు. అభివృద్ధికి కావాల్సిన నిధులు సమకూర్చేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ”తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ. తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివి. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులే. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఇక్కడ చదువుకున్న వారే. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది ఈ యూనివర్సిటీలోనే. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఇది. కొంతమంది రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఈ విశ్వవిద్యాలయం ముందుకు తీసుకెళ్లింది. మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారి ఈ యూనివర్సిటీకి చెందిన విద్యార్థే. ఎంతో మంది మేధావులను అందించిన ఘన చరిత్ర ఉస్మానియా యూనివర్సిటీ సొంతం” అని సీఎం కొనియాడారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఈ విద్యాలయాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందని ఆరోపించారు. దీనికి పూర్వ వైభవం తీసుకువస్తామని ప్రకటించారు. ఆ క్రమంలోనే చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించామని గుర్తు చేశారు. 108 ఏండ్ల చరిత్రలో దళితుడు వైస్ ఛాన్స్‌లర్ కాలేదనీ,. ప్రస్తుతం తమ ప్రభుత్వం దళితుడిని వీసీగా నియమించిందని పేర్కొన్నారు. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి రావాలని ఆకాంక్షించారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ”దేశంలో 60 శాతం జనాభా 35 ఏండ్ల లోపు వారే. ఇది మన దేశ సంపద. 21 ఏండ్ల వయసులో ఐఏఎస్‌లు దేశానికి సేవలందిస్తున్నప్పుడు శాసనసభలో అడుగు పెట్టేందుకు 35 ఏండ్ల వయోపరిమితి ఎందుకు?” అని సీఎం ప్రశ్నించారు. వయోపరిమితిని 21 ఏండ్లకు ఎందుకు తగ్గించకూడదో ఆలోచన చేయాలని కేంద్రానికి సూచించారు. యూనివర్సిటీలు చదువులకు మాత్రమే పరిమితం కాకుండా పరిశోధనలకు వేదిక కావాలని అన్నారు. ”సైద్ధాంతిక పరమైన భిన్నాభిప్రాయాలపై చర్చలు జరగాలి. సాంకేతిక పరమైన చర్చలు జరగాలి. వర్సిటీలు, విద్యాలయాల్లో సిద్ధాంతపరమైన పోరాటాలు, సామాజిక చైతన్య ఉద్యమాలు లేని కారణంగా చిన్న చిన్న కాలేజీల్లో కూడా విద్యార్థులు గంజాయి సేవించడం లాంటి వ్యసనాల బారిన పడుతున్నారు. ఇది మంచి పరిణామం కాదు” అని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాలయాలు విద్యతో పాటు దేశానికి నాయకత్వం వహించే నిపుణులను తయారు చేయాలని ఆకాంక్షించారు ఉస్మానియా యూనివర్సిటీలో పోలీసులు కనిపించొద్దని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ”నిరసన తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది. కొంతమంది రాజకీయ నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది. వారి ఉచ్చులో మీరు పడొద్దు. సమస్యలుంటే మాకు చెప్పండి. మా మంత్రులు మీకు అందుబాటులో ఉంటారు. డిసెంబర్‌లో ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టండి. మళ్లీ యూనివర్సిటీకి వచ్చి అభివృద్ధికి కావాల్సిన నిధులు మంజూరు చేస్తా” అని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## 15 రోజుల్లో కోదండరామ్‌కు ఎమ్మెల్సీ

ప్రొఫెసర్ కోదండరామ్‌పై కుట్ర చేసి సుప్రీంకోర్టుకు వెళ్లి ఆయన ఎమ్మెల్సీ పదవి తొలగించారని సీఎం ఆరోపించారు. మరో 15 రోజుల్లో ఆయన మళ్లీ ఎమ్మెల్సీ అవుతారని సీఎం స్పష్టం చేశారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ఆయనకు తమ సర్కార్ సముచిత స్థానం కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. ఆయన పదవి పోయిందని కొంతమంది నాయకులు పైశాచిక ఆనందం పొందుతున్నారని ఎద్దేవా చేశారు. ”అపోహలకు లోను కాకండి. అబద్ధాల సంఘం చెప్పే మాటలు నమ్మొద్దు. వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నాయని ప్రచారం చేసి అడ్డుకున్నారు. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేనేలేవు. మానవ రూపంలో ఉన్న మృగాలు ఉన్నాయి. వాళ్లు తెలంగాణ సమాజానికి పట్టిన చెదలు లాంటి వారు. అలాంటివారు మళ్లీ అధికారంలోకి వస్తే ఉస్మానియా యూనివర్సిటీని ఉండనివ్వరు” అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రొఫెసర్ కోదండరామ్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మెన్లు, యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఎం.కుమార్, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అనుమతి లేని కేబుల్స్‌ను తొలగించాల్సిందే

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :




అనుమతి లేకుండా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లు తొలగించవచ్చని హైకోర్టు మరోసారి స్పష్టం చేసింది. కేబుల్ వైర్ల తొలగింపుపై ఎయిర్‌టెల్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. రామంతాపూర్ ఘటన తరువాత విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల వల్లనే ప్రమదం చోటు చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ క్రమంలో జిహెచ్‌ఎంసి వ్యాప్తంగా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లను సిబ్బంది తొలగిస్తున్నారు. దీంతో హైకోర్టులో ఎయిర్‌టెల్ సంస్థ పిటిషన్ దాఖలు చేసింది. అనుమతి తీసుకున్న కేబుళ్లను సైతం తొలగిస్తున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. దీంతో ఏయే స్తంభాలకు అనుమతి తీసుకున్నారో చూపించాలని టిజిఎస్పిడిసిఎల్ తరపు న్యాయవారి కోరారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం అనుమతిలేని కేబుళ్లను తొలగించొచ్చని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# యూరియా పాపం కేంద్రానిదే

**ప్రతిపక్షాల మాయమాటలు నమ్మొద్దు**

**రైతులకు మంత్రి తుమ్మల బహిరంగ లేఖ**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడటానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమేనని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. విపక్షాలు చెప్పే మాయమాటలు, దుష్ప్రచారాన్ని నమ్మొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన ఈ మేరకు రైతులకు బహిరంగ లేఖ రాశారు. కేంద్రం కేటాయింపులు, సరఫరా, స్వదేశీ యూరియా, దిగుమతి చేసుకున్న యూరియా, ప్రస్తుత పరిస్థితులను ఆ లేఖలో వివరించారు. “దేశానికి దిగుమతి అయిన యూరియాలో.. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు కేంద్రం 3.94 లక్షల మెట్రిక్ టన్నుల మేర మన రాష్ట్రానికి కేటాయించింది. అందులో 2.10 లక్షల టన్నులు మాత్రమే సరఫరా అయ్యింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య ఉద్రిక్తతలతో ఎర్రసముద్రంలో నౌకల రాకపోకలు నిలిచిపోయాయి. దేశీయ యూరియా ఉత్పత్తి కూడా ఆశించిన స్థాయిలో లేదు. ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి 1,69,325 టన్నులను కేటాయిస్తే.. 1,06,852 టన్నుల మేర సరఫరా జరిగింది. ఇది కూడా యూరియా కొరతకు కారణమే” అని ఆయన వివరించారు. ఖరీఫ్ సీజన్‌కు 9.80 లక్షల టన్నులు, ఆగస్టు నాటికి 8.30 లక్షల టన్నులను కేటాయించినా.. ఇప్పటికి 5.72 లక్షల టన్నులు రాష్ట్రానికి అందిందని, ఇంకా 2.58 లక్షల టన్నుల యూరియాను సరఫరా చేయలేదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర బీజేపీ నేతలు వాస్తవాలను గ్రహించి, ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవుపలికారు. యూరియా విషయంలో సోషల్‌మీడియాలో బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు చేస్తోందని బహిరంగ లేఖలో తుమ్మల మండిపడ్డారు. “రైతుల ముసుగులో బీఆర్ఎస్ నేతలు ఆందోళనలు చేస్తున్నారు. పీఏసీఎస్ కార్యాలయాల వద్ద చెప్పులు క్యూలైన్‌లో పెట్టిస్తున్నారు. మహిళలను క్యూలైన్‌లో నిలబెట్టి, సోషల్ మీడియాలో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు. ఈ చర్యలతో శునకానందం పొందుతున్నారు” అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు నానో యూరియా వాడకాన్ని పెంచాలని తుమ్మల కోరారు. “నానో యూరియాతో భూసారం దెబ్బతినదు. తక్కువ ఖర్చుతో రైతులకు మేలు జరుగుతుంది. పర్యావరణహితంగా ఉంటుంది” అని వివరించారు.



## బీజేపీ, కాంగ్రెస్

# దొందూ దొందే

**మోడీతో రేవంత్ రెడ్డిలో పాయికారి ఒప్పందం**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలి**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణకు ద్రోహం చేయడంలో కాంగ్రెస్, బీజేపీలు దొందూ దొందేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీతో సీఎం రేవంత్ రెడ్డి లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా సంక్షోభానికి రేవంత్ సర్కార్‌దే పూర్తి బాధ్యత అని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సమక్షంలో బీజేపీ సీనియర్ నాయకులు అలూరి విజయభారతి, పలువురు నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీల మధ్య అంతర్గత ఒప్పందాలతో తెలంగాణ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో గతంలో కేసీఆర్ ప్రారంభించిన భవనాలనే సీఎం రేవంత్ రెడ్డి మళ్లీ ప్రారంభించారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గతంలో ఏ ముఖ్యమంత్రి మాట్లాడని రీతిలో వికృతమైన మాటలు, బండబూతులను రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 26-08-2025


## యూరియా సరఫరా పెంచి కొరత నివారించాలి

**ఏఐకేఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు**

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



కేంద్ర ప్రభుత్వం యూరియా సరఫరా పెంచి రాష్ట్రంలోని కొరతని నివారించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏఐకేఎస్ చింతకాని మండల కమిటీ ఆధ్వర్యంలో యూరియా కొరతపై తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కొండవర్తి గోవిందరావు మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమవడంతో వర్షాలు కూడా నమృద్ధిగా కురవడంతో రైతులు యూరియా వాడకం విరివిగా పెరిగిందని యూరియా వాడకాన్ని తగ్గించాలని కోరుతూ ప్రధాని మోడీ కేవలం ఒక పత్రిక ప్రకటన విడుదల చేసి రైతులకు అవగాహన కల్పించకుండా రాష్ట్రాలకు కేటాయింపుల్లో 30శాతం తగ్గించి సరఫరా చేయడం వల్లే నేడు ఈ పరిస్థితి ఏర్పడి రైతులు ఆందోళనకు గురవుతన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆందోళనను దృష్టిలో ఉంచుకుని తక్షణమే యూరియా నరఫరా పెంచాలన్నారు. రామగుండం ఫ్యాక్టరీని తెరిచి ఎరువుల సరఫరా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. అనంతరం తహసీల్దార్ కరుణాకర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూచిపుడి రవి, గౌరవ అధ్యక్షులు ఏపూరి రవింద్రబాబు, జిల్లా నాయకులు పావులూరి మల్లిఖార్జునరావు, సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, ఏఐకేఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల వెంగళరావు, నాయకులు కొండపర్తి బాలాజీ, కన్నెబోయిన నర్సింహారావు, గోగుల ఆది, సింగారపు సత్యనారాయణ, అబ్బూరి మహేష్, మార్గం శ్రీను, కొల్లి రవి మాజీ ఎంపీటీసీ హేమ తదితరులు పాల్గొన్నారు.

# పురాతన బంగారు నాణేలు అమ్ముతామని మోసం

- రూ.20 లక్షల దోపిడీ
- 4 మంది నిందితులు అరెస్ట్
- రూ.13.25 లక్షల నగదు స్వాధీనం
- సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్నకుమార్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి
పోతరాజు వెంకన్న



సూర్యాపేట డివిజన్ డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ ప్రసన్నకుమార్ కేసు వివరాలు వెల్లడించారు. ఈ సమావేశంలో సీఐ రాజశేఖర్, ఎస్సై మహేశ్వర్ పాల్గొన్నారు. తుమ్మలపెంపహాడ్ గ్రామానికి చెందిన, దురాజుపల్లి గ్రామ శివారులో హొటల్ నిర్వహిస్తున్న నిమ్మనగోటి వెంకటేశ్వర్లను నిందితులు ఏ1 పసుపుల గణేష్, ఏ2 ఓర్సు చంటి కలిసి "మా వద్ద పురాతన బంగారు నాణేలు ఉన్నాయి, తక్కువ ధరకే అమ్ముతాము" అంటూ నమ్మబలికారు. రూ.20 లక్షలకు బేరం కుదుర్చుకుని, 10వ తేదీన రూ.5 లక్షలు, 11వ తేదీన రూ.15 లక్షలు తీసుకున్నారు. అనంతరం నాణేలు ఇవ్వకుండా, రెండు కోళ్లను కోసి రక్తంతో గాయాలున్నట్లు నకిలీ వీడియో రూపొందించి "గుర్తు తెలియని వ్యక్తులు డబ్బులు దోచుకుపోయారు" అంటూ బాధితుడిని తప్పుదారి పట్టించారు. అదనంగా భయపెట్టి PhonePe ద్వారా రూ.10,000 వసూలు చేశారు. బాధితుడు చివ్వెంల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నలుగురు నిందితులను దురాజుపల్లి గ్రామ శివారులో అదుపులోకి తీసుకుని, రూ.13.25 లక్షల నగదు వివో వై75 మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం తొమ్మిది మందిపై కేసు నమోదు చేయగా, నలుగురిని రిమాండ్‌కు తరలించారు. పసుపుల గణేష్ రూ.12.50 లక్షలు, ఓర్సు చంటి రూ.6.00 లక్షలు, ముద్దంగుల వెంకన్నరూ.1.00 లక్ష,పసుపుల సత్యం రూ.0.50 లక్ష

స్వాధీనం చేసిన సొమ్ము
గణేష్ వద్ద రూ.9.80 లక్షలు, చంటి వద్ద రూ.3.20 లక్షలు, వెంకన్న వద్ద రూ.25,000/-

అరెస్టు చేసిన వారు
పసుపుల గణేష్ (24) వ్యాపారం, ఆర్/ఓ తెల్లబండ కాలనీ, దురాజుపల్లి, ఓర్సు చంటి (35) మేసన్, ఆర్/ఓ తెల్లబండ కాలనీ, దురాజుపల్లి, ముద్దంగుల వెంకన్న (30) మేసన్, ఆర్/ఓ తెల్లబండ కాలనీ, దురాజుపల్లి, పసుపుల సత్యం (34) మేసన్, ఆర్/ఓ తెల్లబండ కాలనీ, దురాజుపల్లి

పరారీలో ఉన్నవారు
పసుపుల నవీన్ ఏ బంగారి (35), ఓర్సు శ్రీను (35), ఓర్సు గోపమ్మ (30), పసుపుల లక్ష్మి (32), ముద్దంగుల అంజలి (30) "పురాతన నాణేలు, ఖజానా పేరుతో త్వరగా డబ్బులు వస్తాయంటూ ఎవరైనా నమ్మబలికితే మోసపోవద్దు. అనుమానాస్పద ఆఫర్లు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి," అని డీఎస్పీ ప్రసన్నకుమార్ సూచించారు. ఈ చర్యను డీఎస్పీ ఆదేశాల మేరకు సూర్యాపేట రూరల్ సీఐ పర్యవేక్షణలో చివ్వెంల ఎస్సై మహేశ్వర్ మరియు సిబ్బంది విజయవంతంగా నిర్వహించారు.


## సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండల కేంద్రంలో గంగవరపు విజయకుమార్ భవన్లో జరిగిన సిపిఐ పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి ,జిల్లా కార్యవర్గం సభ్యులు కొండపర్తి గోవిందరావు, ఏపూరి రవీంద్రబాబు పావులూరి మల్లికార్జునరావు, కూచిపూడి రవి ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు ,ఖమ్మం మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ ,సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, మండల సహాయ కార్యదర్శిలు మార్గం శ్రీను, అబ్బూరి మహేష్ ,మండల నాయకులు దొబ్బల వెంగళరావు ,సింగారపు సత్యనారాయణ, కొల్లి రవి, గోగుల ఆది ,వేముల జానికిరాములు ,నారపోగు హైమ ,తాళ్లూరి యాదరిగి, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధ రామేశ్వర్ నగర్ గ్రామపంచాయతీ శంకుస్థాపన..



**-ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ**

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూర్ మండలంలోని సిద్ధ సిద్ధ రామేశ్వర నగర్‌లో సోమవారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ శంకుస్థాపన చేయడం జరిగింది. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను గురించి అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా ,రెండు లక్షల వరకు నిధులు మంజూరు చేస్తున్నారని దీనిని అందరూ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. అన్ని ప్రభుత్వ పథకాలు అందరికీ అమలు అవుతున్నాయా అని అడిగారు అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ నిధులు సకాలంలో అందుతున్నాయా, లేదా అని కనుక్కున్నారు .ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, సుదర్శన్, నరసింహారెడ్డి, లింబాద్రి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుంగతుర్తి తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేసిన రేషన్ డీలర్లు

**ఐదు నెలలుగా కమిషన్ కోసం ఎదురు చూపు**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



రేషన్ డీలర్లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం రేషన్ డీలర్లు తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రేషన్ డీలర్లు తహసిల్దార్ దయానంద కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు ఓర్సు వెంకన్న మాట్లాడుతూ... ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 5 మాసాల కమీషన్ డబ్బులు రాకా రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పెండింగ్ కమీషన్ డబ్బులు రాకుంటే రాబోవు వినాయక చవితి, బతుకమ్మ, దసరా పండుగలను జరుపుకోలేని దుర్భర పరిస్థితి నెలకొందని వాపోయారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో మానిఫెస్టోలో పెట్టిన రూ. 5 వేల గౌరవ వేతనం, క్వింటాల్‌కు కమీషన్ రూ.300 పెంపును కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పులి ముత్తయ్య, వెంకట నరసయ్య, ఈగ లక్ష్మయ్య, వెంకన్న, విజయ్ కుమార్, యాదగిరి, వేణు, యాకయ్య,శ్రీధర్, పాల్గొన్నారు.

## అధిక ధరలకు ఎరువులను అమ్మిన లింక్ పెట్టి అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటాం

**మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర**

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలంలోని చింతకాని, నాగిలిగొండ, పాతర్లపాడు నాగులవంచ గ్రామాల్లోని ఫెర్టిలైజర్ షాపులను మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర తనిఖీ చేయడం జరిగింది. ఎరువుల స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్ ,బిల్ బుక్, ఇన్వాయిస్ లను పరిశీలించడం జరిగింది. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని మరియు రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలియజేయడం జరిగింది. రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని మనకు జిల్లా నుంచి ఎప్పటికప్పుడు మండల కోటను కేటాయిస్తున్నారని రైతులు ఎవరు ఆందోళన చంద వద్దని చెప్పారు. అలాగే ప్రవేట్ ఎరువుల డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. అలానే ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని అధిక ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి మానస పాల్గొన్నారు.

# క్రీడా పోటీలతో మానసిక ఉల్లాసం..

- విద్యార్థులు మంచి క్రీడాకారులుగా రాణించాలి
- వెంపటిలో ఎస్ జి ఎఫ్ కబడ్డీ క్రీడలను ప్రారంభించిన నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



మానసికొల్లాసానికి క్రీడలు దోహదపడతాయని, మంచి క్రీడాకారులుగా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు ఆకాంక్షించారు. సోమవారం మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తో కలిసి కబడ్డీ క్రీడలను గుడిపాటి సైదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత పాఠశాల విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడలు శారీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఈ వెంపటి గ్రామం కబడ్డీ క్రీడలకు పెట్టింది పేరుగా ఎంతోమంది క్రీడాకారులుగా తీర్చిదిద్ది తద్వారా ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడే విధంగా తీర్చిదిద్దిన ఈ గ్రామంలో నిర్వహిస్తున్న పోటీలను నా చేతుల మీదుగా ప్రారంభించడం నా అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని క్రీడా పోటీల్లో ప్రతి విద్యార్థిని, విద్యార్థి గెలుపు ఓటమి పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కబడ్డీ క్రీడలు రెండు రోజులు నిర్వహించనున్నట్లు ఎస్ జి ఎఫ్ మండల కన్వీనర్ కొండగడుపుల యాకయ్య తెలిపారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు మల్లేష్ తన చక్కటి వాగ్ధాటి తో యాంకరింగ్ చేస్తూ విద్యార్థులను ఉత్సాహ పరిచారు. అనంతరం మార్చి ఫస్ట్ లో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతి తో పాటు షీల్డ్ ను బహూకరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బోయినీ లింగయ్య, ఎస్ జి ఎఫ్ నియోజకవర్గ బాధ్యులు యాకన్న, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామ నరసమ్మ, జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీను,రావులపల్లి ప్రధానోపాధ్యాయురాలు గీత, గ్రామ కార్యదర్శి వీరేందర్, క్రీడల నిర్వహణకు సహకరించిన దాతలు శ్రీకాంత్ చార్యులు,మాజీ ఎంపిటిసి గాజుల యాదగిరి, గుండగాని అంజయ్య, కోరుకొప్పుల చంద్రయ్య, రచ్చ చంద్రమౌళి,అబ్బ గాని మహేష్, వెంకన్న, వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి





టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూరు మండలం పరిధిలోని కంచర్ల , అయ్యవారిపల్లి గ్రామంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ , హేమిమా, ఆధ్వర్యంలో డెంగ్యూ పాజిటివ్ వచ్చిన ఇంటి పరిసరాలను స్ప్రేయింగ్ టీం కామారెడ్డి నుండి వచ్చి 50 ఇండ్లను సందర్శించి ,ఫీవర్ సర్వే ,మరియు లార్వా సర్వే, నిర్వహించారు.ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ, ఈ వ్యాధులు దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయని, అందువల్ల దోమలు పుట్టకుండా, కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, తద్వారా దోమలు వ్యాప్తి చెందకుండా ఉంటాయని, దోమతెరలు వాడాలని , సాయంత్రం కిటికీలు, తలుపులు మూసివేసి ఉంచాలని ,ఈ కాలంలో చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్యల విస్తరణాధికారి వెంకటరమణ, ఆరోగ్య కార్యకర్త శ్యామల, ఎం ఎల్ హెచ్ పి, పూజ ఆశ సిబ్బంది పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 26-08-2025


# స్నేహ సొసైటీలో దివ్యాంగులకు యోగ్యమైన సేవలు అందుతున్నాయి

**లోకల్ ప్రాజెక్టు కమిటీ చైర్పర్సన్ చంద్రకళ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దివ్యాంగుల, అంధుల పాఠశాలల్లో ఆ విద్యార్థులకు ఊహించని విధమైన యోగ్యమైన సేవలు అందుతున్నాయని లోకల్ ప్రాజెక్టు కమిటీ చైర్పర్సన్ చంద్రకళ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నిజామాబాద్ నగరంలోని స్థానిక మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్, దివ్యాంగుల పాఠశాలలో అందుల ప్రత్యేక పాఠశాల తల్లిదండ్రుల సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి లోకల్ ప్రాజెక్టు కమిటీ చైర్పర్సన్ చంద్రకళ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ తనొక దివ్యాంగురాలి తల్లిగా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ.. స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాలల్లో, దివ్యాంగులకు మంచి సేవలు అందుతున్నాయని వారు మానసికంగా, సాంస్కృతికంగా, విద్యా పరంగా అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధిని సాధిస్తున్నారని, కళ్ళు ఉండి తెలివి లేని వారు, తెలివి ఉండి కళ్ళు లేని వారికి, విద్యను అందిస్తున్న స్నేహ సొసైటీ నిర్వాహకులు జ్యోతి, సిద్దయ్య లకు అభినందనలు




తెలిపారు. అందుల ప్రత్యేక పాఠశాలలో అంద విద్యార్థులు తమ అద్భుతమైన గాత్రంతో ఆలపిస్తున్న పాటలు ఎంతో మధురంగా ఉన్నాయని, అందరినీ ఆకట్టుకుంటు న్నాయని ఆమె కొనియాడారు. దివ్యాంగుల స్వయం సమృద్ధిలో తల్లిదండ్రుల పాత్రను పోషిస్తున్న సిద్దయ్య, జ్యోతి నిజంగా అభినందనీయులు అన్నారు. అందులు అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య మాట్లాడుతూ అందుల ప్రత్యేక పాఠశాలలో విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని, ముఖ్యంగా సైన్స్ లో జాతీయస్థాయిలో అంధ విద్యార్థి పాల్గొన్నదని, చెస్ లో రాష్ట్రస్థాయిలో తమ పాఠశాల అంద విద్యార్థులు స్వర్ణ పతకాన్ని, రజత పతకాన్ని సాధించారని, అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలలో, యోగాలో అంధ విద్యార్థులు తమ ప్రతిభను చూపిస్తున్నారని ఆయన తెలిపారు. గత సంవత్సరం అందులో పాఠశాల విద్యాశాఖ ద్వారా గుర్తింపు పొంది అందులకు సేవల ను అందిస్తుందని, ఇప్పటివరకు తమ పాఠశాలలో చదువుకున్న 30 మంది అంధ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని ఆయన వివరించారు. అందుల కోసం ఇంకా తమ సేవలను విస్తృత పరుసామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంధుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, లోకల్ ప్రాజెక్టు కమిటీ సభ్యులు సుధా ఉపాధ్యాయురాలు, అబ్రహం, ఇస్రాత్ బేగం తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా అంధ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోకల్ ప్రాజెక్టు కమిటీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంధుల ప్రత్యేక పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాన్సువాడ నర్సింగ్ కాలేజీలో మహా సుదర్శన యాగం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



త్వరలో ప్రారంభమవుతున్న బాన్సువాడ బి.ఎస్సి. నర్సింగ్ కాలేజీలో సోమవారం వేదపండితుల ఆధ్వర్యంలో మహా సుదర్శన యాగం ఘనంగా జరిగింది. ఉదయం పుణ్యావచనంతో ప్రారంభమైన కార్యక్రమంలో శ్రీ లక్ష్మీగోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిపారు. ఈ యాగంలో తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, కలశపూజ, కంకణధారణ, నవగ్రహ పూజ అనంతరం సుదర్శన యాగం జరిపి పూర్ణాహుతి చేశారు. తరువాత నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని త్వరలో ప్రారంభమయ్యే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూడా మహా సుదర్శన యాగంలో ఎమ్మెల్యే పోచారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో బాన్సువాడ, నసురుల్లాబాద్ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను క్యాప్స్ రింగ్ చేసిన హౌసింగ్ ఎఈ టి. సుప్రియ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం లో సుకుమార్ 521 ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ కావడం తో ప్రభుత్వం లబ్ధిదారులకు ఇచ్చింది.లబ్దిదారుల యొక్క ఇళ్ల నిర్మాణం బేస్మెంట్ వరకు అయిపోయి బిల్లుల కోసం ఎదురు చూస్తున్న వారి ఇళ్ల దగ్గర కు వచ్చి క్యాప్స్ రింగ్ చేసి ఆధార్ చూసి లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. ఆధార్ కార్డులో ఆంధ్రప్రదేశ్ అని ఉంటే డబ్బులు పడటం లేట్ అవుతుందని తక్షణమే ఆధార్ కార్డును తెలంగాణ రాష్ట్రానికి మార్చుకోవాలని ఆమె లబ్ధిదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చింతకాని, నర్సింహాపురం, పందిళ్ళపల్లి ,బొప్పారం, రామకృష్ణాపురం గ్రామాల్లో ఆయా గ్రామ కార్యదర్శులతో కలిసి పరిశీలించి క్యాప్ సింగ్ చేశారు. ఆమెతోపాటు రామకృష్ణాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి నల్లగట్ల మురళీకృష్ణ ఉన్నారు.

# చింతకానిలో పంట ధ్వంసం.. పోలీసుల వైఫల్యం కారణమే : సిపిఎం

**చర్యలు తీసుకోకపోతే స్టేషన్ ముట్టడిస్తాం: నున్నా నాగేశ్వరరావు**

టైమ్స్ ఆఫ్ వార్త- చింతకాని

చింతకాని పోలీసుల వైఫల్యం వల్ల సిపిఎం బోనకల్ మండల కార్యదర్శి కిలారు సురేష్ పంటలు ధ్వంసమయ్యాయని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్ర విమర్శలు చేశారు. నిందితులపై రెండు రోజుల్లో చర్యలు తీసుకోకపోతే చింతకాని పోలీస్ స్టేషన్‌ను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన నున్నా నాగేశ్వరరావు సురేష్ సాగుచేసిన పత్తి, పెసర, వరి పంటలను చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన నంజాల నాగేశ్వరరావు ధ్వంసం చేశారని పోలీసులకు ఫిర్యాదు చేసినా, కేసు నమోదు చేసినా, అరెస్టులు జరగలేదని అధికార పార్టీ ఒత్తిడితో పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. "చట్టాన్ని అమలు చేయటానికా పోలీసులు? లేక అధికార పార్టీ ఆదేశాలు వినటానికా?" అని ఆయన ప్రశ్నించారు. మాజీ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు ప్రోత్సాహంతోనే ఈ విధ్వంసం జరిగిందని, డిప్యూటీ సీఎం మల్లు నందిని పేరు వినిపిస్తూ గ్రామంలో అరాచకాలు సృష్టిస్తున్నారని నున్నా మండిపడ్డారు. రెండు రోజుల్లో నిందితులను



అరెస్టు చేయకపోతే వందల మంది కార్యకర్తలతో పోలీస్ స్టేషన్ ముట్టడిస్తామని, తదుపరి పరిణామాలకు పోలీసులు పూర్తి బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, బోనకల్-చింతకాని మండల నాయకులు కిలారు సురేష్, రాచబంటి రాము తదితరులు పాల్గొన్నారు.

# నాగమ్మ దశదినకర్మలో కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

నర్సింపురం గ్రామానికి చెందిన నాగమ్మ దశదినకర్మలో పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారిలో అబ్దుల్ మజీద్ , ఎస్కే కాసిం , నాటు రాయి వెంకట్రావు , మట్టి అంజి , దొడ్డ అచ్చయ్య ,దొడ్డ పూర్ణయ్య, కర్రీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1000 మట్టి విగ్రహాలు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు పట్టణ కేంద్రంలో భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1000 మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పట్టణ ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు నీటిని కలుషితం కాకుండా కాపాడడానికి భారతి ఫౌండేషన్ ద్వారా 1000 మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాలు చేయడం చాలా ఆదర్శనీయమని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను తగ్గించుకుంటూ మట్టి విగ్రహాలను ప్రోత్సహిస్తూ పర్యావరణాన్ని కాపాడుకుంటూ ప్రజలందరూ సంతోషంగా వినాయక చవితి జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వాడడం వలన నీళ్లు కలుషితమై పర్యావరణం దెబ్బతింటుందని అందుకే ప్రతి ఒక్కరు మట్టితో తయారు చేసిన విగ్రహాలను పూజించాలని కోరారు. భారతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాజబాబు గౌడ్, ఇంత మంచి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అలాగే సమాజానికి ఉపయోగపడే ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు మున్ముందు చేయాలని రాజబాబు గౌడ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జెపి, సిద్ధా గౌడ్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటిపాముల లింబాద్రి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాటికొండ మల్లేశం, కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు గంగెల్లి మధుసూదన్ ,అశోక్ నాగరాజు ,పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాలుపంచుకున్నారు.



# ఫోటోగ్రఫీ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక..



టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

భిక్కనూర్ మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక అందరి సభ్యుల సమక్షంలో మాసుపల్లి పోచమ్మ ఆలయ ఆవరణలో జరిగింది. అధ్యక్షునిగా దూదేకుల షమీర్, కార్యదర్శి రామగాళ్ల బాబు, క్యాషియర్గా బూర్ల శ్రావణ్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అలాగే గౌరవ సలహాదారులుగా బత్తుల భిక్షపతి, గౌరవ అధ్యక్షులుగా ఉప్పరి లింబాద్రి, ఉపాధ్యక్షునిగా సిహెచ్, జనార్దన్, ఉపకార్యదర్శి బండమీద రాజు, కో క్యాషియర్ రామగాళ్ల వంశీ, పి అర్ ఓ, మిద్దె లోకేష్ లను బాడీగా ఎన్నుకోవడం జరిగింది మరియు ఇట్టి కార్యక్రమం లో బిక్కనూర్ మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫీ యూనియన్ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది.

# సంగంలో బిజెపి నేత ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడనియోజకవర్గం,నసురుల్లాబాద్ మండలంలోని సంగం గ్రామంలో సోమవారం రోజు కోనేరు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బాన్సువాడ బిజెపి నాయకులు ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ సహకారంతో మెడి కవర్ హాస్పిటల్ , నిజామాబాద్ వారి పర్యవేక్షణలో ఉచిత "మెగా హెల్త్ క్యాంప్" ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి కామారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు ముఖ్యఅతిథిగా హాజరై, మాజీ ఎంపీపీ పాల్త్య విటల్ తో కలిసి రిబ్బన్ కటింగ్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, వృద్ధులు, యువకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మెడి కవర్ హాస్పిటల్ సిబ్బంది వివిధ రకాల వ్యాధులతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు, వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# రాజాపూర్‌లో అంబేద్కర్ విగ్రహ భూమి పూజ

**అంబేద్కర్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బంగారం మైసయ్య నేతృత్వం**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బిచ్కుంద మండలం రాజాపూర్ గ్రామ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ స్థాపన కోసం సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బంగారం మైసయ్య, బాన్సువాడ డివిజన్ అధ్యక్షుడు దేశాయ్‌పేట్ బిచ్కుంద ప్రశాంత్‌కుమార్, రాజాపూర్ అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు రాజు నేతృత్వం వహించారు. అనంతరం బుద్ధవందన పూజ జరిగింది. గ్రామ పెద్దలు బైరి లక్ష్మణ్, మున్నూరు చందర్, జ్ఞానేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు గైని రవి, మండల అధ్యక్షుడు పరశు రాం, డివిజన్ నాయకులు మల్లూరు సాయిలు, మన్నే చిన్న సాయిలు, గున్న సాయిలు, మాదరి శివయ్య, నేలకంటి గంగాధర్, ఆర్టీసీ మారుతి, పోతురాజు సాయిలు తదితరులు పాల్గొన్నారు. అలాగే రాజాపూర్ అంబేద్కర్ సంఘ నాయకులు గైని రవి, బాలు, నీరడి రవి, గొట్టం మొగులయ్య, గైని సాయిలు, గొట్టం పెద్ద సాయిలు, రఘునందన్, అంజయ్య, విట్టల్, నాగయ్య, శంకర్‌తో పాటు దళిత సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

# బాన్సువాడ మున్సిపల్ సిబ్బందికి మట్టి విగ్రహాలను పంపిణీ

**కమిషనర్ శ్రీహరి రాజు**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ కమిషనర్ బి. శ్రీహరి రాజు సోమవారం బీసి సంక్షేమ శాఖ అందించిన పర్యావరణ హితమైన మట్టి గణేశ్ విగ్రహాలను సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా, కమిషనర్ పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలు ఉపయోగించడం ప్రాముఖ్యతను వివరించారు. అలాగే, రంగు పూసిన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పిఓపి) గణేశ్ విగ్రహాల వల్ల ఏర్పడే నీటి కాలుష్యం గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మల్లికార్జున్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 26-08-2025
4

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**యాదాద్రిజిల్లాలో పురోగతిపై ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య అధికారులతో సమీక్ష**





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి ప్రతినిధి ఖాజా భాయి

తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదాద్రి జిల్లా అధికారులను ఆదేశించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో లోని మినీ మీటి ంగ్ హాల్లో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనుల పురోగతి పై జిల్లాలోని యంపిడిఓ, మున్సిపల్ కమిషనర్లు, యంపిఓలు, హౌసింగ్ సిబ్బందితో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు,జిల్లాలోని సంబంధిత అధికారులతో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని మండలాల వారీగా వారు సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య వారిని ఉద్దేశించి మాట్లడుతూ జిల్లాలోని ప్రతి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంభదించిన పురోగతిపై వారు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 9398 ఇండ్లు మంజూరు కాగా,7719 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మార్కౌట్ చేపట్టడం జరిగిందని అధికారులు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద లబ్దిదారులకు నీడ కల్పించాలనే గొప్ప ఉద్దేశ్యం తో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునే విధంగా లబ్దిదారులును ప్రోత్సహించాల్సిన అవసరముందని బీర్ల ఆదేశించారు.ఇప్పటి వరకు మంజూరు అయిన ఇళ్లన్ని 100శాతం పనులు ప్రారంభం కావాలని కోరారు. చాలా మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులు పూర్తి చేసుకోవడానికి ఉత్సాహంగా ఉన్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిర్మాణపు పనుల బట్టి వారి ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ విజయసింగ్, ఏఈ శ్రీరాములు, ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 ల్లో హైకోర్టు అడ్వకేట్ తాట్కోల్ వెంకట్రాంరెడ్డి లా ఫామ్ ఆఫీస్ ఓపెనింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ శాసన సభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ మంత్రి అంజవ్వ గణేష్ , నసురుల్లాబాద్ మండల అధ్యక్షులు నందు పటేల్ , రాష్ట్ర గిరిజన విభాగ ఉపాధ్యక్షులు ప్రతాప్ సింగ్ రాథోడ్ , మాజీ సొసైటీ చైర్మన్ మైలారం భాస్కర్ రెడ్డి , మాజీ సర్పంచ్ తిమ్మాపూర్ కమ్మ సత్యనారాయణ, యువ నాయకుడు సుజిత్ రెడ్డి, పాల్గొనడం జరిగింది.

**షేక్పేట్ ప్రచారంలో...**

అలాగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా షేక్ పెట్ పరిధిలో ప్రచారంలో పాల్గొన్న షేక్ పెట్ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్రెడ్డి.నియోజకవర్గ ముఖ్య నాయకులు ప్రచారంలో పాల్గొనడం జరిగింది.

# ప్రజావాణికి 102 ఫిర్యాదులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 102 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 102 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బారాస నేత డా. దుద్దాల అంజిరెడ్డికి ఘన స్వాగతం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

రైతు జిల్లా సమన్వయ సమితి అధ్యక్షులు డాక్టర్ దుద్దల అంజి రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ లో సోమవారం నాడు చేరికతో బారాస యువకులు శివ సూరి ఆధ్వర్యంలో. బాన్సువాడ అంబేద్కర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున ఘనస్వాగతంపలికారు.అంబేద్కర్ కి పూలమాలలు సమర్పించి తన వెంటమేమంతావెన్నుముకల ఉంటామని, బాన్సువాడ నిజయోజక వర్గానికి బి ఆర్ ఎస్ పార్టీ పూర్వ వైభవం వస్తుంది అనీ ఆశ భావం వ్యక్త చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ , మోచి గణేష్ , యువ నాయకులు శివ సూరి, సుమేరు ,మౌలా, సంజయ్, గోపి,సమీర్ , జావేద్,షోయబ్ తదితారు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# రోగులతో ఆసుపత్రికి కిటకిట...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్స్వాడ పట్టణం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని ఓపివిభాగం కిటకిట లాడుతుంది. సీజనల్ వ్యాధులతో ఆసుపత్రి ప్రాంగణం రోగులతో నిండిపోయింది. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరు జ్వరం, దగ్గు ,జలుబులతో ఆసుపత్రికి చేరుతున్నారు. ప్రజలందరూ దోమతెరలు వాడుతూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలని అంటున్నారు.

# సఖి సురక్ష అభియాన్‌లో పాల్గొన్న ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్..

**అమ్మాయి ఆరోగ్యం అంటే దేశాన్ని రక్షించడం**

**'నా శరీరం, నా సంరక్షణ, నా గౌరవం' అని ప్రతీ ఒక్కరి నినాదం కావాలి'**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




జె ఎన్ టి యూ దగ్గర ఇగ్నిటీ జూనియర్ కాలేజీ లో, ప్రైమ్ 9 సీఈఓ కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సఖి సురక్ష అభియాన్ కార్యక్రమంలో అమ్మాయిల ఆరోగ్యం, ఇంటిమేట్ హైజీన్, పీసీఓడి /పీసీఓఏస్ వంటి సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ విశిష్ఠ అతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా ప్రసంగించిన ప్రేమ్ కుమార్ విద్యార్థినుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ "హైజీన్ అంటే ఆరోగ్యం, ఆరోగ్యం అంటే ఆత్మవిశ్వాసం. ప్రతి అమ్మాయి తన శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. 'నా శరీరం, నా సంరక్షణ, నా గౌరవం' అనేది ప్రతీ ఒక్కరి నినాదం కావాలి" అని సూచించారు. పీసీఓడి /పీసీఓఏస్ సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని, సమయానికి వైద్య సలహాలు తీసుకోవాలని ప్రత్యేకంగా చెప్పారు."విద్యార్థినుల ఆరోగ్యం అంటే సమాజ శ్రేయస్సు, ఆరోగ్యవంతమైన మహిళ సమాజానికి బలం, దేశానికి శక్తి" అని పిలుపునిచ్చారు.అలాగే మహిళల కోసం సురక్షిత వాతావరణం, పోషకాహారం, శారీరక వ్యాయామం, రెగ్యులర్ హెల్త్ చెకప్ అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వేముల మహేష్, పోలెబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తదితరులు పాల్గొని విద్యార్థినులకు ప్రోత్సాహం అందించారు...

# బారాసలో చేరిన డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




కామారెడ్డి జిల్లా మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి సోమవారం నాడు బారాస పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎర్ర వల్లిలోని కేసీఆర్ ఫామ్ లో కేటీఆర్ సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి తెలిపారు. ఆయన వెంట స్థానిక బారాస నాయకులు షేక్ జుబేర్, గణేష తదితరులు న్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

**సబ్ కలెక్టర్ కిరణ్మయి..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ డివిజన్ కేంద్రంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్ మయి సూచించారు. సోమవారం నాడు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో గణేష్ మండపాలు నిర్వాహకులు, శాంతి కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల విజయవంతం కొరకు ప్రభుత్వం సూచించిన నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ, అత్యంత భక్తి శ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో, గణేష్ పండుగ నిర్వహించుకోవాలని కోరారు. ఈ సందర్భంగాఇలాంటిఅవాంఛనీయ సంఘటనలు జరిగిన బాధితులపై కఠినంగా శాఖ పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగించేందుకు గణేష్ మండపాల నిర్వాహకులు, శాంతి కమిటీ సభ్యుల ప్రతినిధులు, తమ పూర్తి సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డివిజన్ కేంద్రంలోని అన్ని గణేష్ మండపాల నిర్వాహకులు, శాంతి కమిటీ సభ్యులు, రెవెన్యూ ,పోలీస్, ఎలక్ట్రికల్, సిబ్బందితోపాటు తదితరులు, పాల్గొన్నారు.



# విద్యుత్ రాయితీ కోసం నూతన రేషన్ కార్డు దారుల ఎదురు చూపు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

రాష్ట్ర ప్రభుత్వం అందించే విద్యుత్ రాయితీ కోసం నూతనంగా రేషన్ కార్డు పొందిన లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు.ప్రభుత్వం రెండువందల యూనిట్ ల వరకు గృహ వినియోగ దారులకు ఉచితంగా విద్యుత్ అందిస్తుంది. ఉచిత విద్యుత్ పొందాలంటే లబ్ధిదారులు మీ సేవలో సంబందించిన సైట్ లో దరఖాస్తు చేసుకోవలసి వస్తుంది. ప్రస్తుతం నూతనంగా రేషన్ కార్డులు పొందిన వారు ఉచిత విద్యుత్ కోసం మీ సేవలో నిరాశ ఎదురు అవుతుంది. ఉచిత విద్యుత్ సైట్ ను ప్రభుత్వం మూసి వేశారు. దీనితో ఉచితంగా విద్యుత్ పొందే అవకాశం కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ కార్డులు పొందిన వారికి ఉచిత విద్యుత్ సౌకర్యం కలిపించాలని డిమాండ్ చేస్తున్నారు

# దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ ఓట్ చోరీ ఉద్యమం..

**ఉద్యమానికి మద్దతుగా నియోజకవర్గాల వారీగా డిజిటల్ ప్రచారం.. టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రారంభించిన " ఓట్ చోరీ " పాదయాత్రకు దేశవ్యాప్తంగా చేపట్టిన ఉద్యమానికి మద్దతుగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో ఐదు నియోజకవర్గాలకు కార్యక్రమంలో భాగంగా డిజిటల్ వాహనాల ద్వారా ప్రచారం చేయడానికి, వాహనాలను ప్రారంభించిన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖల మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ , టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం , మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇంఛార్జిలు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంస్థల చైర్మన్లు, అనుబంధ సంస్థల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

TIMES OF VARTHA (26-08-2025)_times of varha main (13-2).qxd 8/26/2025 6:51 AM Page 5



# 'ఉద్యోగుల హక్కుల సాధన కోసం జంగ్ సైరన్'

**సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినంగా భావించి నల్ల బ్యాడ్జీలతో నిరసన**

**ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి తరలిరావాలి**

**ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ పిలుపు**

**మేము సైతం సైనికుల్లా ఉద్యమించేందుకు సంసిద్ధం..**

**అన్ని ఫోరమ్ శాఖల అధ్యక్ష కార్యదర్శుల నినాదం**



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

అఖిలభారత ఉద్యోగుల సమైక్య జాతీయ నాయకుల పిలుపు మేరకు "ఉద్యోగుల హక్కుల సాధన కోసం జంగ్ సైరన్" మోగించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని నిజామాబాద్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ పిలుపునిచ్చారు. ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ అధ్యక్షతన టీఎన్జీవో అత్యవసర జిల్లా సర్వసభ్య సమావేశం టీఎన్జీవో కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో ఎజెండా అంశాలపై సభ్యులందరితో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా చైర్మన్ సుమన్ కుమార్ మాట్లాడుతూ... గత నెలలో జరిగిన టీఎన్జీవో బోనాల ఉత్సవం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. అనంతరం ఉద్యోగుల హక్కుల సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు చర్చలు జరిపినప్పటికీ సమస్యల పరిష్కారానికి ఏర్పడిన జాప్యం, అనిచ్చితిని తొలగించేందుకు 206 భాగస్వామ్య సంఘాలతో ఏర్పడిన ఉద్యోగ జేఏసి సమక్షంలో ఇటీవల టీఎన్జీవో కేంద్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో అఖిలభారత ఉద్యోగుల సమైక్య జాతీయ అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్, టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హుస్సేని ముజీబ్, ఇతర రాష్ట్ర జేఏసీ నాయకుల సమక్షంలో రాష్ట్ర జేఏసీ సమావేశంలో సుదీర్ఘంగా చర్చలు జరిపిన అనంతరం ఉద్యోగుల హక్కుల సాధన కోసం జంగ్ సైరన్ మోగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ ఉద్యమ కార్యాచరణను తెలుపుతూ సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహదినంగా భావించి ఆరోజున ఆయా జిల్లాల ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల కార్యాలయలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు నిర్వహించే కార్యచరణను రూపొందించమన్నారు. అనంతరం హైదరాబాద్ లలిత కళాతోరణంలో రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీపీఎస్ అంతం కోసం ఏర్పాటు చేసిన ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉద్యోగుల హక్కుల సాధనకు జిల్లాల పర్యటనలో భాగంగా బస్సు యాత్రగా సెప్టెంబర్ 11న జిల్లా కేంద్రానికి విచ్చేయనున్న జేఏసీ రాష్ట్ర నాయకులను సాధారణ ఆహ్వానించి ఎంప్లాయిస్ జేఏసీ నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన బహిరంగ సభకు ప్రతి ఉద్యోగి ఉద్యమ స్ఫూర్తితో విచ్చేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా జరిగిన టీఎన్జీవో జిల్లా అత్యవసర సర్వసభ్య సమావేశంలో ఉద్యోగులను సమాయత్త పరిచారు. సమావేశానంతరం రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు జిల్లా నాయకత్వం చేపట్టబోయే ఈ ఉద్యమ కార్యాచరణకు మేము సైతం సైనికుల్లా ఉద్యమించేందుకు సంసిద్ధంగా ఉన్నామని అన్ని ఫోరమ్ శాఖల అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. సమావేశానికి టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, నిజామాబాద్ అర్బన్ యూనిట్ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, ఆర్మూర్ యూనిట్ అధ్యక్షుడు శశికాంత్ రెడ్డి, ఎస్ %డ% ఎల్ ఆర్ యూనిట్ అధ్యక్షుడు సూర్యప్రకాష్, ఎస్ ఆర్ ఎస్ పి యూనిట్ కార్యదర్శి సాయి కృష్ణ, నిజాంబాద్ రూరల్ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు అతిక్ అహ్మద్, బి. శ్రీనివాస్, పురుషోత్తం, శివకుమార్, మంజుల, జాఫర్ హుస్సేన్, మహేందర్, విశాల్, పార్థసారథి, శ్రీరాములు, గంగరాజు, ఇందిర, రాజేశ్వర్, ప్రకాష్, విజయలక్ష్మి, సునీల్, స్వామి, సంధ్యారాణి, శ్రీప్రియ, రాజ్ కుమార్, సురేష్, తిరుపతి, టీఎన్జీవో ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్, క్లాస్ ఫోర్ జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**సమీక్ష సమావేశంలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

**టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**




అనునిత్యం ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించే విధుల్లో నిమగ్నమై ఉండే పారిశుద్ధ్య కార్మికుల భద్రతా, సంక్షేమానికి ప్రాధ్యాన్యత ఇవ్వాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన మాన్యువల్ స్కావెంజర్స్ సర్వే కమిటీ సమావేశం జరిగింది. పారిశుధ్య కార్మికులకు అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. ఆయా శాఖల ద్వారా పారిశుధ్య కార్మికులకు అమలవుతున్న పథకాలు, ప్రయోజనాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎక్కడ కూడా మాన్యువల్ స్కావెంజర్స్ లేరని, 1993 నిషేధ చట్టం పకడ్బందీగా అమలవుతోందని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రజిత కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పారిశుధ్య కార్మికుల సేవలను వినియోగించుకోవడం జరుగుతోందని అన్నారు. జిల్లాలోని నిజామాబాద్ నగరపాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలు, 545 గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుధ్య కార్మికులు ఇంటింటి చెత్తను సేకరించి, వాహనాల ద్వారా డంప్ యార్డులకు తరలిస్తున్నారని అన్నారు. కాగా సఫాయి కర్మచారీలు, పారిశుద్ధ్య కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు అర్హులైన వారి పిల్లలకు ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ అమలయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదవశాత్తు పారిశుద్ధ్య కార్మికులు మరణిస్తే బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందేలా చొరవ చూపాలన్నారు. మాన్యువల్ స్కావెంజర్ నిషేధ చట్టం గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృతంగా కృషి చేయాలన్నారు. అపరిశుభ్ర వాతావరణంలో విధులు నిర్వర్తించే పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు, వారి సంక్షేమానికి పెద్దపీట వేయాలని సూచించారు. కార్మికులకు కనీస వేతనాలు అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని, బీమా సౌకర్యం, పీ.ఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలు వర్తించేలా చూడాలన్నారు. సఫాయి కర్మచారీలు అందరూ ఆన్లైన్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ రవిబాబు, సీ.పీ.ఓ రతన్, వివిధ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ కుమారస్వామి జన్మదిన వేడుకలు...

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కృష్ణా రావు**

**సొంత నిధులతో 25 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ..**

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి కాలనీ లోని కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ కుమారస్వామి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వేడుకల్లో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన సొంత నిధులతో 25 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమం కుమారస్వామి చేతుల మీదుగా నిర్వహించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా వారికి శిక్షణ తరగతులు నిర్వహించి అనంతరం కుట్టు మిషన్లు అందించడం ఎంతో సంతోషంగా ఉందని.. అంతేకాకుండా కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రత్యేకంగా మహిళలకు పార్కులను నిర్మించడం.. వారు ఆర్థికంగా బలపడడానికి తక్కువ వడ్డీ రుణాలు అందించడం ..వృత్తి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ..
బి ఆర్ ఎస్ నాయకులు రాజేష్ రాయి, తదితరులు పాల్గొన్నారు...

# పర్యావరణ హితమే లక్ష్యంగా మట్టి గణపతులు పంపిణి

**పర్యావరణాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలను కాపాడుకుందాం..**

**కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**

**టైమ్స్ ఆఫ్ వార్త- కుకట్ పల్లి**

పర్యావరణ హితమే లక్ష్యంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ వినాయక చవితి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అందించిన మట్టి వినాయక విగ్రహాలను డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హెూటల్ చౌరస్తా వద్ద కార్పొరేటర్ చేతులమీదుగా డివిజన్ ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, అందమైన సమాజాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉంది కావున మట్టి విగ్రహాలను పూజించి వినాయక పండుగ ఘనంగా జరుపుకోవాలని అన్నారు. విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, విషపదార్థాలు ఉపయోగించడం వల్ల వృక్ష, జంతు జీవనంపై ప్రభావం పడుతుందన్నారు. ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది కాబట్టి ప్రజలందరూ మట్టి గణనాథులనే పూజించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, మల్లేష్, షౌకత్ అలీ మున్నా, లింగం, రాజుగౌడ్, అర్వరవి, సంపత్, ఎస్.ఆర్.పి ఎ. నాగేశ్వర నాయక్, ఎస్.ఎఫ్.ఏ మల్లేష్, జి.హెచ్.ఎం.సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...



# మట్టి గణపతి లనే పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం..

**మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన కార్పొరేటర్ రోజా దేవి రంగారావు**



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లో బాగ్ అమీర్ వార్డ్ కార్యాలయం నందు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, కార్పొరేటర్ మాట్లాడుతూ పర్యావరణ హితంగా గణేశ్ నవరాత్రులను జరుపుకోవాలని, మట్టి వినాయకులను వినియోగించి ప్రకృతిని కాపాడాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ మనోహర్ రెడ్డి, కుమార్ ,తీగల కృష్ణారావు, ఎంజాల యాదగిరి, మురళీమోహన్, జగదీష్ గౌడ్, రవీందర్రావు, సంతోష్, హరీష్, తదితరులున్నారు.

# శ్రీ హేమ దుర్గా అమ్మవారి 25వ వార్షిక ఉత్సవాలు...

**ప్రత్యేక పూజలు చేసిన బండి రమేష్ దంపతులు...**

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



మియాపూర్ ఆల్విన్ కాలనీ చౌరస్తా దగ్గరలో ఉన్న శ్రీ హేమ దుర్గా అమ్మవారి దేవస్థానం 25వ వార్షిక ఉత్సవాలు సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. టిపిసిసి ఉపాధ్యక్షులు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారినీ ఆలయాన్ని పూలమాలతో, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. బండి రమేష్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడంతో పాటు హెూమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగాబండి రమేష్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు...

# ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీల సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న రాష్ట్ర బీసీ నాయకులు...

**మద్దతు తెలిపిన రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ**

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



స్థానిక సంస్థల ఎన్నికలలో 42 % బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య హైదరాబాద్ ఇందిరా పార్క్ నందు నిర్వహించిన సత్యాగ్రహ దీక్షలో పాల్గొని సంఘీభావం మద్దతు తెలియజేసిన తెలంగాణ బీసీ విద్యుత్ ఉద్యోగా సంస్థ అధ్యక్షులు కొడపాక కుమారస్వామి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్, కార్యనిర్వక అధ్యక్షులు జీ. బ్రహ్మేంద్ర రావు, తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, పృథ్వి గౌడ్, రామ్ మూర్తి గౌడ్, నంద గోపాల్, రాష్ట్ర నలుమూలల నుంచి బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలిపినారు.

# పర్యావరణ హిత మట్టి వినాయకుల తయారీ పోటీ



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లోని రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మట్టి వినాయకుల తయారీ పోటీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజీకి చెందిన సుమారు 100 మంది విద్యార్థులు స్వయంగా మట్టితో వినాయక విగ్రహాలను తయారు చేసి తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి. రామ్మోహన్ రెడ్డి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మట్టి వినాయకులు పర్యావరణ రక్షణకు తోడ్పడతాయన్నారు. ఇటువంటి సుస్థిర పద్ధతులు భవిష్యత్ తరాలకు పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కలిగించడానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రంగ రత్నం, విభాగాధిపతి రాజేష్, అధ్యాపకులు రాము, రంజిత్, వెంకట రమణ, హన్మంద్లు, రామస్వామి, రామకృష్ణ, వినయ్ కుమార్, రంజితా, జయప్రసాద్ తో పాటు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 26-08-2025


# "పెన్షనర్ ఉద్యమాలకు కేంద్రం తెలంగాణ ఆల్ పెన్షనర్స్"

**తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ జనరల్ గడ్డం అశోక్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

రాష్ట్రంలో పెన్షనర్ ఉద్యమాలకు నాంది పలికి రాష్ట్రంలో ఉన్న మొత్తం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులను, పెన్షనర్లతోపాటు ఐక్య ఉద్యమాల లోకి వచ్చే విధంగా మార్గదర్శకత్వం వహించింది తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అని సంఘం రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ జనరల్ గడ్డం అశోక్ అన్నారు. సోమవారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ నిజామాబాద్ డివిజన్ మహాసభ పెన్షనర్స్ భవన్లో ఘనంగా నిర్వహించారు. పెన్షనర్లకు చట్టబద్ధంగా రావలసిన పెన్షనరీ బెనిఫిట్స్ సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్నాయని వాటిని చెల్లించటానికి ప్రభుత్వం ముందుకు రావటం లేదని, దీని మూలంగా అనేక మంది పెన్షనర్లు మానసిక, ఆర్థిక ఇబ్బందులతో చనిపోతున్నారని అన్నారు. సిర్ప హనుమాన్లు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈవిల్ నారాయణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్ల సమస్యలు పట్టించుకోవటం లేదని, పెన్షనర్లు ప్రభుత్వానికి భారంగా భావిస్తూ ఆర్థిక ప్రయోజనాలకు కోతలు విధించేందుకు చట్టాలను సవరిస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్మోహన్ గంటా నరేందర్, ప్రసాద్, రాధా కిషన్, తదితరులు మాట్లాడారు. అధిక సంఖ్యలో హాజరైన పెన్షనర్లు నిజామాబాద్ డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




## బూత్ స్థాయి కార్యకర్త కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సహాయం...

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బూత్ స్థాయి కార్యకర్త సంక్షేమ నిధి నుంచి ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన బూత్ స్థాయి కార్యకర్త మంగలి శేఖర్ కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించిన శేఖర్ కుటుంబానికి అండగా నిలవాలని ఎంపీ అర్వింద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈసహాయం అందించారు. సోమవారం ఎంపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంగల్ లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు కందగట్ల రాంచందర్, స్థానిక నాయకులు ఈ చెక్కును శేఖర్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... పార్టీకి అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్త క్షేమం, భద్రత తమకు ఎంతో ముఖ్యమని అన్నారు. పార్టీకి శేఖర్ అందించిన సేవలను వారు కొనియాడారు. ఆయన సేవలను స్మరించుకుంటూ, పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.




## ఎడపల్లి రైల్వే క్రాసింగ్ వద్ద యువకుడి దుశ్చర్య...



**అరగంట పాటు భారీ ట్రాఫిక్ జామ్...**

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రంలోని బోధన్–నిజామాబాద్ ప్రధాన రహదారిపై ఉన్న రైల్వే క్రాసింగ్ వద్ద సోమవారం ఉదయం ఒక ఆకతాయి యువకుడి దుశ్చర్య కారణంగా భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. నిజామాబాద్ వైపు నుండి బోధన్ వెళ్తున్న రాయలసీమ ఎక్స్ప్రెస్ రైలులో ఉన్న ఒక యువకుడు అత్యవసర చైన్ను లాగడంతో రైలు పట్టాలపైనే ఆగిపోయింది. ఈ ఘటనతో రైల్వే క్రాసింగ్కు అడ్డంగా రైలు నిలిచిపోవడంతో అరగంట పాటు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. లోకో పైలట్ గమనించి రైలు కంపార్ట్మెంట్లోకి వెళ్లేసరికి చైన్ లాగిన యువకుడు రైలు నుంచి దూకి పారిపోయాడు. దీంతో రైలును తిరిగి ప్రారంభించడానికి లోకో పైలట్కు సమయం పట్టింది. ఈ క్రమంలోనే రోడ్డుకు ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. ప్రతిరోజు ఉదయం వేళల్లో ఈ మార్గంలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు పెద్ద సంఖ్యలో ప్రయాణిస్తుం టారు. ఈ కారణంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ప్రాంతంలో తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుంటాయని, రైలు వచ్చే సమయంలో ట్రాఫిక్ను క్రమబద్ధీకరించడానికి ఒక కానిస్టేబుల్ లేదా హోం గార్డును నియమించాలని స్థానికులు పలుమార్లు కోరారు. అయితే, పోలీసులు ఈ విజ్ఞప్తులను పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై అధికారులు తక్షణమే స్పందించి, రైల్వే క్రాసింగ్ వద్ద ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేకపోతే ఇలాంటి సంఘటనలు పునరావృతమై ప్రయాణికులకు మరిన్ని ఇబ్బందులు తప్పవని వారు హెచ్చరిస్తున్నారు.

## ర్యాగింగ్ చేసిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలి

**అన్ని విద్యాసంస్థల్లో ర్యాగింగ్ నివారణ కమిటీలు ఏర్పాటు చేయాలి**

**పిడిఎస్యు ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ లో జూనియర్ మేడికో విద్యార్థి పై సీనియర్ మెడికో విద్యార్థి దాడి చేయడం ర్యాగింగ్ చేయడాన్నీ వ్యతిరేకిస్తూ, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ, డాక్టర్ వృత్తి అనేది సమాజంలో ఎంతో గౌరవప్రదమైనదని అటువంటి వృత్తిని నేర్చుకునే మేడికో విద్యార్థులు ఈ విధంగా తోటి విద్యార్థులను ఇబ్బంది పెడుతూ ర్యాగింగ్ చేయడం, దాడులకు పాల్పడడం చాలా దుర్మార్గమన్నారు. తోటి విద్యార్థి పై సీనియర్ విద్యార్థులు దాడికి పాల్పడినగానీ కళాశాల ప్రిన్సిపల్ ఇప్పటికీ వారి పైన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. జూనియర్ మేడికో విద్యార్థి పై సీనియర్ విద్యార్థి దాడి చేశారని స్వయాన దాడికి గురి అయిన విద్యార్థి చెప్పడం దానికి వ్యతిరేకంగా కళాశాల అధికారులు ప్రవర్తించడం బాధాకరమన్నారు. గతంలో మేడికో విద్యార్థి మానసికంగా కృంగిపోవడంతో ఆత్మహత్య చేసుకోవడం జరిగిందనీ తెలిపారు. వెంటనే ర్యాగింగ్ చేసిన వారిపై దాడి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా అధికారులను కళాశాల అధికారులను డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి విద్య సంస్థలో ర్యాగింగ్ వ్యతిరేక కమిటీలు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండే విధంగా తోడ్పాటు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నసీర్, వైష్ణవి, సృజన్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ అవగాహన 5కే రన్ విజేతలకు బహుమతులు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో ఎయిడ్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఆరోగ్యశాఖ అధికారుల ఆధ్వర్యంలో విద్యార్థులకు 5కే రన్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్ మోహన్ రెడ్డి, అడిషనల్ డి.ఎం.హెచ్.వో డాక్టర్ దేవి నాగేశ్వరి, డాక్టర్ అవంతి మెడికల్ ఆఫీసర్, జెండా ఊపి రన్ ప్రారంభించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులలో ప్రథమ బహుమతి శ్రీవర్ధిని,( జి.జి.కళాశాల), ద్వితీయ బహుమతి అఖిల ( ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల), పురుషులలో జి.జి కళాశాల విద్యార్థులు సిద్ధార్థ ప్రథమ, బాలాజీ ద్వితీయ బహుమతులు అందుకున్నారు. వీరు రాష్ట్ర స్థాయిలో పాల్గొనేందుకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నం, పి.ఆర్.ఓ. డాక్టర్ దండు స్వామి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బాలమణి, టి.బి. హెచ్,ఐ.వి కో – ఆర్డినేటర్ రవిగౌడ్, డి.హెచ్.వో. ఘనపూర్ వెంకటేష్, డి.పి.ఎం. సుధాకర్, సి.ఎస్.ఓ. నవీన్, సి.పి.ఓ. మోహిన్, వివిధ విభాధిపతులు వినయ్ కుమార్, రామకృష్ణ, ఎన్.ఎస్. ఎస్, ప్రోగ్రాం ఆఫీసర్స్ నరేష్ కుమార్, వెంకట రమణ, ఎన్.సీసీ అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి తదితర అధ్యాపకులు, విద్యార్థులు, కెడేట్లు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో వినాయక ప్రతిమల ఉచిత పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

వినాయక చవితి సందర్భంగా ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో పర్యావరణహిత గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్ష కార్యదర్శులు భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ఉన్న శుభం కరోతి దేవాలయంలో ఏర్పాటు చేశారు. మట్టి విగ్రహాల పంపిణీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సుమారు నాలుగు సంవత్సరాలు నుంచి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ముందుగా గణపతి పూజ నిర్వహించి గణపతికి పూలదండ, నైవేద్య%శీ% సమర్పించారు. మన పర్యావరణానికి హాని కలిగించని విధంగా సహజ సిద్ధమైన మట్టి విగ్రహాలతో, సహజ రంగులతో తయారు చేసే విగ్రహాలని పంపిణీ చేశారు. ఈ విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేసినప్పుడు అవి సహజంగా కరిగిపోతాయని, ఎక్కువ గణపతి వల్ల నీటి కాలుష్యం ఉండదన్నారు.




మట్టితో తయారు చేయబడినందున పర్యావరణానికి మేలు చేస్తుందన్నారు. వినాయకుని ఆరాధనతో పాటు ప్రకృతి రక్షణ అన్న భావన ఈకో గణపతి ప్రతిబింబిస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో అధ్యక్షురాలు పైతర శీతల్, ప్రధాన కార్యదర్శి కొక్కొండ భాగ్యలక్ష్మి, కోశాధికారి కొండ పవిత్ర, ఉపాధ్యక్షులు ఇంగు జ్యోత్స్న, కొండ లక్ష్మి, తోడుపునూరి ఉమారాణి, సంయుక్త కార్యదర్శి మద్దెల శైలజ, సంయుక్త కార్యదర్శి బ్రాహ్మణపల్లి శ్రావణి, సంయుక్త కార్యదర్శి కోలావర్ విల్స, ఆర్గనైజింగ్ సెక్రటరీ చెన్న శృతి, కల్చరల్ కన్వీనర్ గాలి శోభ, కన్వీనర్ చెన్న వసంత, బొంపల్లి సుష్మ, కార్యవర్గ సభ్యులు బోనగిరి శిరీ ష, గన్నారపు సవిత, తోడుకునూరి జ్యోతి, రేణికింది పద్మావతి, కో ఆప్షన్ సభ్యులు కొండ వర్ష, గదేవర్ సౌమ్య పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల కమిషన్ చెల్లించాలి

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



రేషన్ఓఅందించే డీలర్ లకు కమీషన్ చెల్లించాలని బోధన్ తహసీల్దార్ విట్టల్ కు బోధన్ రేషన్ డీలర్ లు వినతి పత్రం అందజేశారు. గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు ప్రభుత్వం కమీషన్ చెల్లించక పోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం వేరు వేరు గా బిల్లులు విడుదల చేయడం వలన ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. గత ఐదు నెలల నుంచి తమకు రావలిసిన కమిషన్ రాక పోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొటున్నామని అన్నారు. వెంటనే కమిషన్ సొమ్ము విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం అధ్యక్షులు బిష్మా గౌడ్, కార్యదర్శి సనా పటెల్, డీలర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీ హాస్టల్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




తెలంగాణ యూనివర్సిటీ హాస్టల్స్ లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పి డి ఎస్ యూ తే యూ నాయకులు కే. గౌతం రాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ డాక్టర్ మామిడాల ప్రవీణ్ కు తే.యూ పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యూనివర్సిటీ హాస్టల్స్ లో నాసిరకమైన చికెన్ సప్లై చేస్తున్నారని చికెన్ టెండర్ ను రద్దు చేయాలని, దోమల బెడదను అరికట్టడానికి కిటికీలకు దోమతెరలు ఏర్పాటు చేయాలని దోమల స్ప్రే కొట్టాలని, భోజనంలో పురుగులు వస్తున్నాయని, నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని, కేర్ టేకర్ లను ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మార్చాలనీ, ఓల్డ్, న్యూ బాయ్స్, గర్ల్స్ హాస్టల్లో ట్యాప్స్ సింక్ పైపులు స్విచ్ బోర్డ్స్ మరమత్తులు చేయించాలని, జిమ్ ఏర్పాటు చేయాలని, వాచ్మెన్ లకు టార్చ్ లైట్ లు ఇవ్వాలని, సంవత్సరాలుగా పాతుకుపోయిన కూరగాయలు, గ్రాసరి టెండర్లను రద్దుచేసి ఓపెన్ టెండర్ విధానాన్ని అమలు చేయాలని, హాస్టల్ పగుళ్లు ఏర్పడ్డాయనీ వెంటనే మరమ్మత్తులు చేయించాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం కావున హాస్టల్ ను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తే యూ పి డి ఎస్ యూ నాయకులు గోపి, రాజేందర్, తిరుపతి, రాము తదితదిరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన ఆహారాన్ని విక్రయించాలి

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్




పరిశుభ్రమైన ఆహారాన్ని విక్రయించాలని బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ విక్రయ దారులకు సూచించారు. సోమవారం బోధన్ మునిసిపల్ కౌన్సిల్ హాల్ నందు వీధి ఆహార విక్రేతల కోసం ప్రత్యేక శిక్షణా శిబిరం నిర్వహించారు. నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండర్స్ ఆఫ్ ఇండియా, నెస్లే ఇండియా, తెలంగాణ రాష్ట్రం సంయుక్తంగాఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీధి ఆహార విక్రేతలు పరిశుభ్రతను తప్పని సరిగా పాటించాలని ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ సునీత సూచించారు. వీధి ఆహార విక్రేతలకు పరిశుభ్రత ప్రాముఖ్యత, ఆహార భద్రతా ప్రమాణాలు, వ్యాధుల నివారణ, వంట విధానం, ఆహార నిల్వ, మరియు ప్లాస్టిక్ వినియోగంపై వివరంగా అవగాహన కల్పించారు. ప్రమాణాలు పాటించక పోతే చట్టబద్ధంగా తీసుకునే చర్యల గురుంచి వివరించారు. ఈ సందర్భంగా ఎన్ ఏ ఎస్ వి ఐ రాష్ట్ర అధ్యక్షుడు రంగా శాలివాన్ మాట్లాడుతూ గత 26 ఏళ్లుగా వీధి విక్రేతల హక్కుల కోసం పోరాటం చేస్తున్నామన్నారు. సర్వ్ సేఫ్ ఫుడ్ ప్రాజెక్టు కింద తెలంగాణ వ్యాప్తంగా ఇ 10,000 మందికి పైగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ట్రైనర్ పొన్నాల దినకర్ రాజీవ్ కుమార్ వ్యవహరించారు. శిక్షణ అంత తెలుగు, హిందీలో కొనసాగింది. వీధి అమ్మకాపు దారుల చట్టం –2014 , ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం – 2006 , 2011 , 2023 ఉన్న నియమలను వివరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా టీఎంసి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**బిజెపి రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో పేద ప్రజలు మోసం చేసిందని బిజెపి రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో జిల్లాలోని దండేపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమంలో పాల్గొని, అనంతరం దండేపల్లి మండల తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం రఘునాథ్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు 2 లక్షల రూపాయల రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చి, కేవలం కొందరికి మాత్రమే రుణ మాఫీ చేసి, రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ఎలాంటి షరతులు లేకుండా ప్రతి ఒక్క రైతుకు 2 లక్షల రూపాయల రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మహిళలకు నెలకు 2500 రూపాయలు, కౌలు రైతులకు ఏడాదికి 12,500 రూపాయలు, కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం వంటి అనేక హామీలు ఇచ్చి, పేద ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. అదే విధంగా స్థానికంగా సాగు నీరు సమస్య తీవ్రంగా ఉందని, సాగు నీరు సమస్యను పరిష్కరించాలని, ఉన్నత విద్యకు మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు బిజెపి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి దండేపల్లి మండల అధ్యక్షుడు బందెల రవి గౌడ్, నాయకులు మాదవరపు వెంకట రమణరావు, గోపతి రాజన్న, గాదె శ్రీనివాస్, పత్తిపాక సంతోష్, ముత్తె అనిల్, బెడద సురేష్, చిట్ల శ్రీనివాస్, బొప్పు కిషన్, గుండా ప్రభాకర్, డంక లక్ష్మణ్, ఎంబడి సురేందర్, తులసి, గడికొప్పుల సురేందర్, సత్తన్న, వనపర్తి రాకేష్, గుండా రవీందర్, లక్ష్మినారాయణ, బోడ సత్యనారాయణ, నర్సింగ్ నాయక్, కనకంగి కుమార్, బిల్లకూరి రమేష్ లు పాల్గొన్నారు.

## హెచ్ఎంఎస్ ద్వైపాక్షిక మహాసభలను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) 26వ ద్వైపాక్షిక మహాసభలు ఆగస్టు 30, 31న జిల్లాలోని శ్రీరాంపూర్ లో నిర్వహించడం జరుగుతుందని, ఈ మహాసభలకు సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని యూనియన్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు జే శ్రీనివాస్, కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వెల్ది సుదర్శన్ లు కోరారు. పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో సోమవారం మహాసభ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఈ జనరల్ బాడీ సమావేశంలో సింగరేణి హక్కుల పరిరక్షణకై, తెలంగాణ ఆడబిడ్డ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. తదనంతరం కోల్ బెల్ట్ ప్రాంతమంతా యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత సారథ్యంలో సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో సింగరేణి బచావో యాత్ర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సింగరేణి కార్మికుల పరిరక్షణ కోసం, సింగరేణి సంస్థను కాపాడుకునేందుకు ఈ రణభేరిలో సింగరేణి కార్మికులు ఏకమై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గతంలో పోగొట్టిన వారసత ఉద్యోగాలను కారుణ్య నియామకాల పేరుతో తీసుకువస్తే, మరల ఆరు నెలల నుండి మెడికల్ బోర్డు నిర్వహించకుండా కాలయాపన చేస్తూ, వారసత్వ ఉద్యోగాలను పోగొట్టే ప్రయత్నాన్ని సింగరేణి కార్మికులు తిప్పి కొట్టాలన్నారు. సింగరేణి కార్మికులతో, కార్మిక కుటుంబాలతో దగధగలాడే సింగరేణి ప్రాంతం నేడు మూతపడిన గనులతో బోసిపోయి, సింగరేణి ప్రాంతం అంతా గాఢాంధకారం అలుముకుందని, సింగరేణికి పూర్వ వైభవం తేవడమే అజెండాగా హెచ్ఎంఎస్ పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, జెల్లి రాజేష్, చొప్పరి రామస్వామి లు పాల్గొన్నారు.

## "ఆపరేటర్లకు పని భారం తగ్గించాలి"

**సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో ధర్పల్లి ఏఈకి వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / ధర్పల్లి



విద్యుత్ శాఖలోని సబ్ స్టేషన్లలో పనిచేస్తున్న ఆపరేటర్లకు పని భారం తగ్గించాలని కోరుతూ సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో ధర్పల్లి ఏఈకి వినతి పత్రం అందజేశారు. డిచిపల్లి డివిజన్ గడ్కోల్, ధర్పల్లి సెక్షన్ సబ్ - స్టేషన్ ల లో విధులు నిర్వర్తిస్తున్న ఆపరేటర్లు అధిక పనిభారంతో నలుగురు చేసే పనిని ఇద్దరితోనే చేస్తున్నారు. సబ్ స్టేషన్లలో రూల్స్ ప్రకారం నలుగురు ఆపరేటర్స్ తో కాకున్నా కనీసం ముగ్గురితో సమానంగా డ్యూటీలు చేయించాలని, సెక్షన్లో మ్యాన్ పవర్ ఫుల్ ఉన్నచోట ఒక్కొక్క సబ్ స్టేషన్ లో నలుగురితో కలిపి 8 గంటల షిఫ్టు రొటేషన్ డ్యూటీలు చేయించమని పై అధికారులు ఆదేశాలను జారీ అప్పటికి కింది సెక్షన్ స్థాయిలో అమలు కాకపోవడంతోసీఐటీయూ 1829 నాయకులు గడ్కోల్, ధర్పల్లి సెక్షన్ ఏ ఈ ని వినతి పత్రం అందజేశారు. వీరు సానుకూలంగా స్పందించి ఈ నెల నుంచి (01:08:2025) 10 డ్యూటీల పని విధానాన్ని తక్షణమే ఇంప్లిమెంట్ చేస్తూ సాయంత్రం లోగా డ్యూటీ చార్ట్ వేయిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. మీ సెక్షన్లో ప్రతి సబ్ స్టేషన్ లో ముగ్గురితో సమానం డ్యూటీలు ఒకవేళ అమలుకాని పక్షంలో సీఐటీయూ 1829 యూనియన్ నాయకులు తీసుకోబోయే కార్యాచరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నల్లూరి నరేష్ ప్రెసిడెంట్ రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పాకాల మహేష్, ట్రెజరర్ మురళి జాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభాకర్, ఎన్నం థామస్ నాయుడు, మీడియా ఇంచార్జి, సెక్షన్స్ నుంచి బేలసింగ్, సాయిలు, సంతోష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ధర్మారంలో దారుణం.. ఇద్దరిపై క్రూరహత్య

**మాక్లూర్ పోలీసులు పికెటింగ్ ఏర్పాటు**





టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండలం ధర్మారంలో ఆదివారం అర్ధరాత్రి ఇద్దరు వ్యక్తులపై దారుణ హత్య జరిగింది. వివరాలు .. నిజామాబాద్ గౌతమ్‌నగర్‌కు చెందిన జిలకర ప్రసాద్ ధర్మార గ్రామానికి వచ్చిన సందర్భంగా స్థానిక నడిపి గంగాధర్, అతని కుమారుడు సాయిలుతో ఉదయం గొడవ జరిగింది. ఈ గొడవను మనసులో పెట్టుకున్న ప్రసాద్ స్నేహితుడితో కలిసి రాత్రి గంగాధర్ ఇంటిపై దాడికి వెళ్ళాడు. ఈ క్రమంలో సాయిలు కుటుంబ సభ్యులు ప్రసాద్, అతని స్నేహితుడి కళ్లలో కారం చల్లి, తాళ్లతో కట్టి హత్య చేసినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. సమాచారం అందుకున్న మాక్లూర్ పోలీసులు మృతదేహాలను నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, సాయిలు కుటుంబ సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. ఘటన స్థలాన్ని నార్త్ సీఐ శ్రీనివాస్, మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ పరిశీలించి, గ్రామంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. హత్యకు గల కారణాలు స్పష్టంకావాల్సి ఉంది.

## రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన ఎడపల్లి విద్యార్థినికి లయన్స్ క్లబ్ సన్మానం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





భావి భారత సమాజ నిర్మాణానికి నా వంతు పాత్ర' అనే అంశంపై లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో ఎడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అనూష నాలుగో స్థానం సాధించి,అందరి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా సోమవారం ఆమెను ఘనంగా సన్మానించారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి గుర్తింపు పొందిన అనూషకు ఎడపల్లి లయన్స్ క్లబ్ సభ్యులు మెమెంటో, ప్రశంసాపత్రం అందజేసి అభినందించారు. ఈ సన్మాన కార్యక్రమం ఎంఈఓ గాలప్ప చేతుల మీదుగా జరిగింది. అనూష సాధించిన విజయంపై అందరూ సంతోషం వ్యక్తం చేస్తూ,ఆమె భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం ఎడపల్లి పాఠశాలకు గర్వకారణంగా నిలిచిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు పుష్పలత,గంగారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు ప్రకాష్ రావు, మెర్సీ, కాశీనాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయాలనీ తహసీల్దార్ కి విన్నతి

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం రాష్ట్ర రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు ఐదు నెలల కమిషన్ రానందున అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం సంస్థాన్ నారాయణ పూర్ మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన గౌరవ వేతనం 5000, ఇన్సూరెన్స్, హమాలీ దిగుమతి భరించాలని ఏనెల కమిషన్ ఆ నెలలో డీలర్ ఖాతాలో జమ చేయలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్ను నేరుగా పాత పద్ధతిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లకు కమిషన్ ఒకేసారి విడుదల చేసి డీలర్ల ఖాతాలో జమ చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు దూడల బుచ్చయ్య మండల గౌరవ అధ్యక్షుడు మహేశ్వర స్వామి జిల్లా ఉపాధ్యక్షుడు యాదయ్య మండల ఉపాధ్యక్షుడు చిలుకూరి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కొండూరు శంకరయ్య డీలర్లు కొన్ రెడ్డి లక్ష్మయ్య, బి లింగయ్య, పి సత్తయ్య, ప్రతాప్ రెడ్డి జగదీశ్వరి, అనసూయ, వినోద, డి విజయలక్ష్మి, హేమలత, అరుణ్ కుమార్, నరసింహ, రాజు నాయక్ ఆంగోత్ పాండు నాయక్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

## కృష్ణయ్య సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న జిల్లా బీసీ నేతలు


టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు జిల్లా నుండి బీసీ విద్యార్థి సంఘం నాయకులు తరలివెళ్లారు. ఈసందర్భంగా కృష్ణయ్యను శాలువా, పూలమాలతో సత్కరించి, దీక్షకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సల్మాన్, నాయకులు నస్పూర్ అఖిల్, రాజు కుమార్, సతీష్, సాయినాథ్ లు పాల్గొన్నారు.



## ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-



ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహించు ప్రజావాణి కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి, అర్జీదారుల నుండి దరఖాస్తు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సోమవారం ప్రజావాణిలో ప్రజల సమస్యలు తీర్చడం కొరకు మండలంలోని అధికారులు హాజరై, ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో మండలంలోని అందుగులపేట గ్రామపంచాయతీ ప్రజలు పంచాయతీ పరిధిలో గల కాలనీలలో మురుగు కాల్వల నిర్మాణం చేపట్టాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారన్నారు. అదేవిధంగా ఉదయం మండలంలోని బొక్కల గుట్ట గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, పంచాయతి పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల ఆన్లైన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,బొక్కల గుట్ట గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# శాంతి భద్రతల 'సూపర్ పోలీస్'

## ఉత్తమ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా నాగారం ఎస్సై ఐలయ్య

- గంజాయి డ్రగ్స్ పై ఉక్కుపాదం
- జిల్లాఎస్పీ నరసింహ చేతుల మీదుగా రివార్డు
- టైమ్స్ ఆఫ్ వార్త మీడియాతో 'చీట్ చాట్'లో పాల్గొన్న ఎస్సై మామునూరి ఐలయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

సూర్యాపేట ఎస్పీ కార్యాలయంలో నెలవారి క్రైమ్ మీటింగ్ నందు జిల్లాలో ఉత్తమ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా నాగారం ఎస్సై ఐలయ్య ని గుర్తించి, అతనిని అభినందించి ఎస్పీ చేతుల మీదుగా రివార్డ్ అందుకున్న సందర్భంగా మీడియా 'చిట్ చాట్'లో మామునూరి ఐలయ్య.

### టైమ్స్ ఆఫ్ వార్తతో ఏడాది అనుభవాల షేరింగ్, గణేష్ ఉత్సవాలకు వ్యూహం

సివిల్ వివాదాల్లో చట్టాలపై అవగాహన కల్పిస్తూ.... క్రిమినల్ కేసుల్లో నిందితులకు కౌన్సిలింగ్‌లు ఇస్తూ.... మరోవైపు ప్రజల భద్రతకు భరోసా కల్పించేలా గ్రామాల్లో సదస్సులు నిర్వహిస్తూ.... ఉన్నతాధికారుల సూచనల మేరకు నాగారం మండలంలో శాంతిని నెలకొల్పిన సూపర్ పోలీస్, సబ్ ఇన్‌స్పెక్టర్ మామునూరి ఐలయ్య ఇక్కడ విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధితో చిట్‌చాట్ నిర్వహించారు.

**టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి :** ఎలాంటి వివాదాలు లేకుండా విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న మీకు ముందుగా కంగ్రాట్స్.

**ఎస్ఐ:** థాంక్యూ అండీ, దీనికి మా ఉన్నతాధికారులతో పాటు మీలాంటి బాధ్యతగల వ్యక్తుల సహకారం చాలా ఉంది.

**టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి :** గతంతో పోలిస్తే ఏడాది కాలంలో నాగారం మండలంలో మీరు గమనించిన మార్పులు ఏంటి..!?

**ఎస్ఐ:** క్రైమ్ రేట్ బాగా తగ్గింది. ప్రజలకు పోలీసులు ఉన్నారనే భరోసా పెరిగింది. వివిధ అంశాలపై గ్రామాల్లో నిర్వహించిన "పోలీసు భరోసా సదస్సు'లకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా ప్రజలు శాంతియుత జీవనానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. స్వచ్ఛందంగా పోలీసులకు సహకరిస్తున్నారు.

**టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి :** ఇక్కడ ప్రధాన సమస్య ఏమిటి.! దాని మీరు ఎలా పరిష్కరించారు.!?

**ఎస్ఐ:** నాగారం మండలంలో ఇసుక అక్రమ రవాణా ప్రధాన సమస్యగా ఉండేది. కొంత మంది యువకులు పూర్తిగా ఇసుక రవాణా పై ఆధారపడి చదువును, కెరీర్ ను నిర్లక్ష్యం చేశారు. అక్రమార్జనతో వ్యసనాలకు అలవాటు పడి , గొడవలు సృష్టించేవారు. నేను బాధ్యతలు తీసుకోగానే ప్రభుత్వ పాలసీ ప్రకారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాణాకు చెక్ పెట్టాను. దీంతో పెడదోవ పట్టిన కొందరు ఉపాధి బాటపట్టారు. మరికొందరు చదువుపై దృష్టి సారించారు. ఆటోమేటిక్‌గా అనుబంధ సమస్యలు కూడా పరిష్కారమయ్యాయి.

**టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి :** రాజకీయ నాయకులు , పార్టీల వల్లే యువత పెడదారి పట్టిందంటారా..!?

**ఎస్ఐ:** అలాంటిదేమీ లేదు. ఏ రాజకీయ పార్టీ, ఏ నాయకుడు ఏలాంటి అక్రమాలను ప్రోత్సహించరు. గ్రామాల్లో కొంతమంది యువకులు ఈజీ మనీకి అలవాటు పడి సహజ వనరులపై కన్నేశారు. అక్రమ ఇసుక రవాణా పై వచ్చే ఆదాయంతో వ్యసనాలకు బానిసై, గొడవలకు కారణం అయ్యేవారు. ఈ నేపథ్యంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకుల పేర్లు చెప్పుకోవడమే తప్పు.. అందులో వాస్తవం లేదు.

**టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి :** మండలంలో గంజాయి డ్రగ్స్ దందా,వాడకం ఉందా...!

**ఎస్ఐ :** గంజాయి, డ్రగ్స్ రవాణా , విక్రయం లేదు. కానీ వివిధ ప్రాంతాల నుంచి నాగారం మండల మీదుగా రవాణా చేస్తున్న క్రమంలో ఇంటలిజెన్స్ సహకారంతో పట్టుకున్నాం. స్థానికంగా ఇలాంటి మత్తు పదార్థాలు వాడిన దాఖలాలు లేవు. అయితే హైదరాబాద్ తోపాటు వివిధ ప్రాంతాల్లో ఉండే ఇక్కడి కొందరు యువకులు గ్రామాలకు వచ్చినప్పుడు వాడుతున్నట్టు సమాచారం ఉంది. ఇలాంటి వారిపై నిఘా పెట్టాం. కఠిన చర్యలు తీసుకుంటాం.

**టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి :** నాగారం లాంటి రూరల్ మండలాల్లో ఎలాంటి ఫిర్యాదులు వస్తుంటాయి..?

**ఎస్ఐ :** భూ తగాదాలు.. ముఖ్యంగా బాట, గెట్టు పంచాయతీలు ఎక్కువగా వస్తుంటాయి. కుట్రపూరిత క్రిమినల్ నేరాలు తక్కువే. చిన్న చిన్న కొట్లాటలు, న్యూసెన్స్ కేసులే ఎక్కువ.

**టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి :** మరి "సివిల్ వివాదాల్లో పోలీసులు జోక్యం చేసుకోవద్దు" అంటూ కోర్టులు ఆదేశిస్తున్నాయి కదా..!?

**ఎస్ఐ :** నిజమే, కానీ భూమి యాజమాన్య హక్కులు, పొజిషన్ లాంటి విషయాల్లో మేము జోక్యం చేసుకోవడం లేదు. కేవలం చిన్న చిన్న తగువులు ప్రాణాంతకంగా మారకుండా పోలీస్ గైడ్ లైన్స్ ప్రకారం సమస్యలను పరిష్కరిస్తున్నాం. దీనికి ఉన్నతాధికారుల మార్గదర్శకాలను పాటిస్తున్నాం. గ్రామాల్లో విద్యావంతులు, పెద్దల సహకారం కూడా ఉంది.

**టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి :** నాగారం మండలం అత్యంత సమస్యాత్మక ప్రాంతంగా ఉంది కదా..! నేరస్తులను ఎలా కంట్రోల్ చేస్తున్నారు.!?

**ఎస్ఐ:** నిజానికి పుట్టుకతో ఎవరూ నేరస్తులు కాదు. పెరిగిన వాతావరణం, అవగాహనలోపంతోనే నేరాల బాట పడుతుంటారు. ఇక్కడ కరుడుగట్టిన నేరస్తులు పెద్దగా లేరు. క్షణికావేశంలో జరిగిన గొడవలే తప్ప , కుట్ర కోణం లేదు. రాజకీయ కక్షలు అంతకన్నా లేవు. అయినా నేరస్తులను ఉపేక్షించం. ఎప్పటికప్పుడు బైండోవర్లు చేస్తూ.... కౌన్సిలింగ్ ఇస్తూ.... "జీవితాలను నాశనం చేసుకోవద్దు" అంటూ భవిష్యత్తుపై భరోసా కల్పిస్తున్నాం. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేరాల నియంత్రణకు పటిష్ట వ్యూహం అమలు చేస్తున్నాం.




**టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి :** పొలిటికల్ ప్రెజర్ ఎలా ఉంది..? ప్రజా ప్రతినిధుల నుంచి ఒత్తిడిని ఎలా మేనేజ్ చేస్తున్నారు..!

**ఎస్ఐ:** ఎలాంటి పొలిటికల్ ప్రెజర్ లేదు. విధి నిర్వహణలో ఉన్నతాధికారులు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారు. నిష్పక్షపాతంగా డ్యూటీ చేయడానికి ప్రజా ప్రతినిధులు పూర్తిగా సహకరిస్తున్నారు.

**టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి :** ఓ సివిల్ వివాదంలో మీపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి కదా..?

**ఎస్ఐ:** వాస్తవాలు వెలుగులోకి వచ్చినాక.... అవి ఆరోపణలుగానే మిగిలిపోయాయి. విధి నిర్వహణలో ఇవన్నీ సహజమే.

**టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి :** ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి సహకారం ఉంది...!?

**ఎస్ఐ :** ముఖ్యంగా జిల్లా ఎస్పీ నరసింహ యంగ్ అండ్ డైనమిక్ ఆఫీసర్. ముందస్తుగా పరిస్థితులను అంచనా వేయడంలో దిట్ట. మాకు మంచి మార్గదర్శి. డిఎస్పీ సునిశిత పరిశీలన కలిగిన వ్యక్తి. ఎప్పటికప్పుడు తగిన సూచనలు ,సలహాలు ఇస్తూ గైడ్ చేస్తుంటారు. వీరిద్దరి ద్వారా ఒత్తిడిని తట్టుకోవడం నేర్చుకున్నా. సీ.ఐ కొత్తగా వచ్చారు. ఫుల్ కోపరేటివ్ పర్సన్. ప్రతి సందర్భంలోనూ వెన్నుతట్టి ప్రోత్సహిస్తారు. తన అనుభవాలను మాతో షేర్ చేసుకొని, సూచనలు ఇస్తారు. వెల్ నాలెడ్జ్ పర్సన్.

**టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి :** గతేడాది వినాయక చవితి ఉత్సవాల నిర్వహణలో మీకు మంచి పేరు వచ్చింది..? ఇప్పుడు ఎలా ప్లాన్ చేస్తున్నారు....!?

**ఎస్ఐ:** వ్యక్తిగత నిర్ణయాలు ఏమీ ఉండవు . డిపార్ట్ మెంట్ గైడ్ లైన్స్ మాత్రమే పక్కాగా అమలు చేస్తాం. గణేష్ మంటపాల నిర్వహణకు ముందస్తు అనుమతి తప్పనిసరి. దీనిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుమతుల గురించి గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించి, నిర్వాహకులకు తగు సూచనలు చేశాం. విద్యుత్ , పంచాయతీరాజ్ శాఖల తో కలిసి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం. ముఖ్యంగా డిజేలపై పూర్తి నిషేధం విధించాం.

**టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి :** మిగతా సమయాల్లో డీజే ల వినియోగం విచ్చలవిడిగానే ఉంది కదా...?

**ఎస్ఐ:** మీరన్నట్టు పెళ్లిళ్ల సీజన్ లో సమస్య ఉంది. కానీ మా దృష్టికి వచ్చిన ప్రతిసారి కఠినంగానే వ్యవహరిస్తున్నాం. పోలీసులు రోజూ రెండు పూటలా గ్రామాల్లో పర్యటిస్తూ చెక్ చేస్తున్నారు. మద్యం, డీజే ల వల్లే న్యూ సెన్స్ ఎక్కువగా జరుగుతోంది. ఈ అంశాన్ని సీరియస్ గా పరిగణించి , కఠిన చర్యలు తీసుకుంటాం.

**టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి :** త్వరలో సీఐగా మీ సేవలు మరింతగా విస్తరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.

**ఎస్ఐ:** మీరు కూడా భవిష్యత్తులోనూ అధికారులకు ఇలాగే సహకరాస్తారని భావిస్తున్నాను. థాంక్యూ వెరీ మచ్.

---

## సుధాకర్ రెడ్డి మరణం విప్లవోద్యమానికి తీరని నష్టదాయకం

### విప్లవాల సూర్యుడు సుధాకర్ రెడ్డి కి జోహార్లు

### సిపిఐ తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



కమ్యూనిస్టు దిగ్గజ, భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అగ్రనేత, సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యుడు సురవరం సుధాకర్ రెడ్డి మరణం దేశ విప్లవోద్యమానికి తీరని నష్టదాయకమని సిపిఐ తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్ తెలిపారు. జిల్లాలోని తాండూరు మండల కేంద్రంలో గల భగత్ సింగ్ భవనంలో సోమవారం నిర్వహించిన సంతాప కార్యక్రమంలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సురవరం సుధాకర్ రెడ్డి గొప్ప కమ్యూనిస్టు అని, జాతీయ, అంతర్జాతీయ, రాజకీయ పరిస్థితులను, సవాళ్లను 20 సంవత్సరాల కన్నా ముందే వాటి ప్రమాదాలను, పర్యవసానాలను పసిగట్టి, పార్టీ శ్రేణులను సమరశీల పోరాటాల వైపు నడుపుతూ, దేశ విప్లవోద్యమానికి ఉరకలు పెట్టించారని తెలిపారు. చిన్నతనం నుండే ఏఐఎస్ఎఫ్ లో చేరి, విద్యారంగ సమస్యలపై ఆయన అలుపెరుగని పోరాటం కొనసాగించారని, అంచలంచెలుగా ఎదుగుతూ ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, అనంతరం ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై విద్య, వైద్య, ఉపాధి హక్కులపై ఉద్యమించి దేశ విద్యార్థి, యువతను ఏకం చేశారని వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిపిఐ పార్టీ రథసారథిగా పార్టీ నిర్మాణాన్ని పటిష్ట పరుస్తూ, పాలకుల విధానాలపై సుమారు శంఖం పూరించారన్నారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులుగా పని చేస్తూ, 1985, 1989, 1994 అసెంబ్లీ ఎన్నికలు పోటీ చేశారని 2004లో పార్లమెంటు సభ్యుడిగా పోటీ చేసి, ఎంపీగా గెలుపొందనన్నారు. కార్మిక శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మెన్ గా పనిచేయడంతో పాటు అనేక పార్లమెంట్ కమిటీ చైర్మెన్ గా వ్యవహరించారని గుర్తు చేశారు. 2012 నుండి 2019 వరకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఆయన సేవలు అందించారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఆయన పాత మరువలేనిదని తెలిపారు. ఆయన మృతి యావత్ భారత కమ్యూనిస్టు ఉద్యమానికి, సామాజిక, లౌకిక , ప్రజాస్వామ్య శక్తులకు తీరని నష్టమన్నారు. సుధాకర్ రెడ్డి ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు కంకణ బదులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి గోలేటి బ్రాంచ్ కార్యదర్శి భయ్యా మొగిలి, సిపిఐ తాండూరు మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి వాసాల నాగరాజు, కోశాధికారి పట్టి శంకర్, చంద్రపల్లి గ్రామ కార్యదర్శి కొండు సాయికుమార్, 3 ఇంక్లైన్ గ్రామ కార్యదర్శి కుర్సింగా తిరుపతి, నాయకులు కంబాల చందు, రాజయ్య, ఇందారపు పోషం, ముత్తె శంకర్, కొండు రాజేశం, గోగర్ల దుర్గయ్య, రాగుల రామ్, సాయి, నసీరుద్దీన్ లు పాల్గొన్నారు.

---

## లెదర్ పార్కును ప్రారంభించి, స్థానికులకు ఉపాధి కల్పించాలి

### అర్హులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేయాలి

### బిజెపి ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కు వినతి పత్రం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని లెదర్ పార్క్ నిర్మాణాన్ని తొందరగా పూర్తిచేసి, లెదర్ పార్కును ప్రారంభించి, స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించాలని బిజెపి పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలో వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేసి అనంతరం మండల తహశీల్దార్ సతీష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ, పట్టణంలో 2009లో శంకుస్థాపన చేసిన లెదర్ పార్క్ ఇప్పటివరకు పూర్తికాక, ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. 25 ఎకరాల స్థలంలో పదివేల మందికి జీవనోపాధిగా ఉండాల్సిన లెదర్ పార్క్ ను అభివృద్ధి చేయకపోవడం వల్ల లెదర్ పార్క్ స్థలం కబ్జాకు గురై అవకాశం ఉందన్నారు. వెంటనే లెదర్ పార్క్ ను ప్రారంభించి, స్థానికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. పట్టణం మున్సిపాలిటీ పరిధిలో సింగరేణి రిటైర్డ్ కార్మికులు, వాణిజ్య, వ్యాపారం చేసుకునేవారు గత 40 సంవత్సరాల నుండి స్థానికంగా జీవనం సాగిస్తున్నారని, సింగరేణిలోని అన్ని ఏరియాలలో ప్రజలకు పట్టాలు మంజూరు చేసిన ప్రభుత్వం, పట్టణ మున్సిపాలిటీల్లో మాత్రం ఏ ఒక్కరికి పట్టాలు ఇవ్వలేదని ఆరోపించారు. వెంటనే అర్హులైన వారందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఉన్న నీటి సమస్య, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా ఇండ్ల పట్టాల కోసం డీడీలు కట్టినటువంటి కార్మికులకు, ప్రజలకు, మిగిలిన ఇళ్ల పట్టాలు ఇవ్వాలన్నారు. అదే విధంగా అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులందరికీ 25 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మండల పరిధిలో పామాయిల్ ఫ్యాక్టరీని శంకుస్థాపన చేసినప్పటికీ, అది నేటికి ప్రారంభానికి నోచుకోలేదని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి వివేక్ వెంకటస్వామి స్పందించి, వెంటనే పామాయిల్ ఫ్యాక్టరీని తెరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్, మండల అధ్యక్షుడు జనార్ధన్, క్యాతనపల్లి పట్టణ అధ్యక్షుడు ఠాగూర్ ధన్ సింగ్, సీనియర్ నాయకులు ఆరుముల్ల పోశం, సంజీవ్ రావు, డివి దీక్షితులు, మల్యాల రాజమల్లు, బంగారి వేణుగోపాల్, రొడ్డ మోహన్, ప్రధాన కార్యదర్శులు కర్రావుల వినయ్, కళాధర్ రెడ్డి, వెంకటేష్, ఉపాధ్యక్షులు శనిగారపు శ్రీనివాస్, కూన్సత్ సంతోష్ రామ్, మహిళా నాయకురాలు ప్రియాంక, రజిత, సంధ్యారాణి, రజిత, రమ్య సత్యం భాయి, గాదె రాములు పాల్గొన్నారు. లెదర్ పార్కును ప్రారంభించి, స్థానికులకు ఉపాధి కల్పించాలి

---

## విద్యార్థుల కోసం వినూత్న బోధన, జాతీయ గుర్తింపు పొందిన భీంపుత్ర శ్రీనివాస్

### క్లిష్టమైన శాస్త్రాంశాలను సరళంగా వినూత్న బోధనలో మందమర్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడి కొత్త ప్రాజెక్ట్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ప్రాథమిక స్థాయి విద్యార్థులు క్లిష్టమైన అంశాలను సులభంగా అర్థం చేసుకునేలా బోధన సామగ్రి రూపకల్పన ఉపాధ్యాయులకు పెద్ద సవాలే. ఈ సవాలను అవకాశంగా తీసుకుని వినూత్న పద్ధతుల్లో విద్యార్థులకు విజ్ఞానాన్ని చేరవేస్తూ రాష్ట్రానికే గర్వకారణంగా నిలుస్తున్న ఉపాధ్యాయుడు భీంపుత్ర శ్రీనివాస్ జలంపెల్లి. గత రెండు దశాబ్దాలుగా పరిసరాల విజ్ఞానంలో విద్యార్థులకు క్షేత్రపర్యటనలు, ప్రత్యక్ష అనుభవాలు, కొత్త బోధనోపకరణాల ద్వారా సమగ్ర విజ్ఞానం అందిస్తూ వస్తున్న ఆయన, ఇటీవల సంవత్సరాల్లో "టీ-షర్టులపై అంతర్గత అవయవాలు" ముద్రించి విద్యార్థులకు మానవ శరీర నిర్మాణం పై స్పష్టతనిచ్చిన ప్రయోగం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ఈ కాన్సెప్ట్ రాష్ట్రంలోని అనేక పాఠశాలల తో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా బోధనలో ఉపయోగించబడుతోంది. ఇదే దారిలో మరో ముందడుగు వేసిన శ్రీనివాస్ ఇప్పుడు విద్యార్థులకు మానవ శరీరంలోని అస్థిపంజర వ్యవస్థ, కండరాల వ్యవస్థ, మెదడు-నాడీ వ్యవస్థ, రక్త ప్రసరణ, శ్వాస, జీర్ణ, విసర్జన వ్యవస్థలన్నిటినీ ఒకే బోధన పరికరంలో చూపించేందుకు "మానవ శరీర ముసుగు (ఇంటర్నల్ ఆర్గాన్స్- ఫుల్ బాడీ సూట్) రూపకల్పన చేశారు. ఈ వినూత్న ఆవిష్కరణ ద్వారా విద్యార్థులు తరగతి గదిలోనే ప్రత్యక్ష అనుభవంతో మానవ శరీరాన్ని అర్థం చేసుకునే అవకాశం పొందుతున్నారు. సోమవారం పట్టణంలోని ఫిల్టర్ బెడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు ఈ విధానం ద్వారా సైన్స్ బోధించారు. సందర్భంగా భీం పుత్ర శ్రీనివాస్ జలంపల్లి మాట్లాడుతూ, "సైన్స్ అంటే సంక్లిష్టం కారాదు%ొ% సరళం కావాలి, విద్యార్థులకు మరింత సులభం కావాలనేదే నా ఆచరణ, నా అభిలాష" అని శ్రీనివాస్ తెలిపారు. ఈ ప్రాజెక్టు రూపకల్పనలో సహకరించిన ఎమరాల్డ్ సత్యం, సప్తగిరి ఆర్ట్స్ రాజు, ప్రేమ్ అన్నలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "ఉపాధ్యాయునిగా నాకు లభించిన ఈ గుర్తింపు కన్నా గొప్ప గౌరవం మరొకటి లేదు. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఉపాధ్యాయులందరికీ ఈ ప్రాజెక్టును అంకితం చేస్తున్నాను" అని ఆయన గర్వంగా పేర్కొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
26-08-2025


# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ,త్వరితగతిన పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం శేషపల్లి గ్రామానికి చెందిన నక్క పవన్ కుమార్ తమ కుటుంబం గత సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని కొంతమంది అక్రమంగా ఆక్రమించుకొని తమను బెదిరిస్తున్నారని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండల కేంద్రానికి చెందిన పుప్పాల మహేష్ తనకు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్/జూనియర్ కళాశాలలో బిసి క్యాటగిరి క్రింద ఎంపిసి మొదటి సంవత్సరంలో సీట్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కన్నెపల్లి మండలం దాంపూర్ గ్రామానికి చెందిన అర్కాం గంగారాం, అర్కాం పోశయ్య తాము గత 20 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని తమ పేరిట పట్టా చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన కొప్పుల సత్యనారాయణ తమ తాతల నుండి తమకు రావలసిన వాటా భూమిని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం బూడిదగడ్డ బస్తీకి చెందిన ఎనగందుల మౌనిక ఇందిరమ్మ ఇండ్ల అర్హుల సర్వేలో తనను అర్హులుగా ఎంపిక చేశారని, కానీ అర్హుల జాబితాలో తన పేరు లేదని, ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు పట్టణానికి చెందిన దొంగారి సాంబక్క తన భర్త చనిపోయినందున తనకు పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట పట్టణం గోదావరి రోడ్ కు చెందిన మామిడి రాజశేఖర్ తాను ఇంటర్ ఒకేషనల్, ఎంఎల్టి ఒక సంవత్సరం శిక్షణ పూర్తి చేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం రామ్ నగర్ ప్రాంతానికి చెందిన చిట్యాల లింగయ్య, భీమయ్య, కంది సమ్మిరెడ్డి లు తమ దరఖాస్తులో వారి నివాసాలకు వెళ్లే దారిలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, రోడ్డుపై చెత్త వేసే వారికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మంచిర్యాల జిల్లా చౌక ధరల దుకాణాల డీలర్ల సంక్షేమ సంఘం ప్రతినిధులు తమ దరఖాస్తులో గత 5 నెలలుగా రేషన్ డీలర్లకు రావలసిన కమిషన్ విడుదల చేయాలని కోరారు. మందమర్రి మండలం శంకర్ పల్లి గ్రామస్తులు తమ గ్రామం నుండి సండ్రోన్ పల్లి గ్రామానికి వెళ్లే రహదారి మరమ్మత్తులు చేపట్టి పాలవాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కొట్టే సంపత్ కుమార్ తమ గ్రామానికి ప్రధాన రహదారి ధ్వంసమైనందున రసూల్ పల్లి నుండి చిర్రకుంట వరకు రెండు వరసల రహదారి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో ఇబ్బందుల్లో ప్రజలు

**స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**

**మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్**

**ఆనాటి, నేటి పాలనపై ఎల్ఈడి ప్రదర్శన**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**




రాష్ట్రంలో 20 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. జిల్లాలోని క్యాతనపల్లి లో గల తన నివాసంలో సోమవారం నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం ఎల్ఈడి స్క్రీన్ తో 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన ఏ విధంగా ఉండే, అదేవిధంగా 20 నెలల కాంగ్రెస్ పరిపాలన ఏ విధంగా ఉందని ఎల్ఈడి స్క్రీన్ తో వివరించారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ, హైదరాబాద్ నుండి ప్రత్యేక బృందంతో ఎల్ఈడి స్క్రీన్ తో గత బిఆర్ఎస్ పాలన, నేటి కాంగ్రెస్ పాలన మధ్య తేడాలను అద్దం పట్టేలా, అందరికీ అర్థమయ్యేలా ఎల్ఈడి స్క్రీన్ తో ప్రదర్శన చేపట్టడం జరిగిందని తెలిపారు. వీటిపై ప్రజల్లో విస్తృత చర్చ జరిపించి, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థ ఎన్నికల కోసం ప్రతి ఒక్క ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానానికి ఇంచార్జ్ ల ప్రకటన, ప్రతి ఒక్కరికి గెలుపు కొరకు అనుసరించిన విధివిధానాల గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్, మాజీ జడ్పిటిసి లు, మాజీ ఎంపీటీసీ లు, మాజీ ప్రజాప్రతినిధులు, నియోజకవర్గం లోని బిఆర్ఎస్ పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేయాలి

**బిజెపి ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కు వినతి పత్రం**

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

పట్టణంలోని లెదర్ పార్క్ నిర్మాణాన్ని తొందరగా పూర్తిచేసి, లెదర్ పార్కును ప్రారంభించి, స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించాలని బిజెపి పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలో వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేసి అనంతరం మండల తహశీల్దార్ సతీష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ, పట్టణంలో 2009లో శంకుస్థాపన చేసిన లెదర్ పార్క్ ఇప్పటివరకు పూర్తికాక, ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. 25 ఎకరాల స్థలంలో పదివేల మందికి జీవనోపాధిగా ఉండాల్సిన లెదర్ పార్క్ ను అభివృద్ధి చేయకపోవడం వల్ల లెదర్ పార్క్ స్థలం కబ్జాకు గురై అవకాశం ఉందన్నారు. వెంటనే లెదర్ పార్క్ ను ప్రారంభించి, స్థానికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. పట్టణం మున్సిపాలిటీ పరిధిలో సింగరేణి రిటైర్డ్ కార్మికులు, వాణిజ్య, వ్యాపారం చేసుకునేవారు గత 40 సంవత్సరాల నుండి స్థానికంగా జీవనం సాగిస్తున్నారని, సింగరేణిలోని అన్ని ఏరియాలలో ప్రజలకు పట్టాలు మంజూరు చేసిన ప్రభుత్వం, పట్టణ మున్సిపాలిటీల్లో మాత్రం ఏ ఒక్కరికి పట్టాలు ఇవ్వలేదని ఆరోపించారు. వెంటనే అర్హులైన వారందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఉన్న నీటి సమస్య, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా ఇండ్ల పట్టాల కోసం డీడీలు కట్టినటువంటి కార్మికులకు, ప్రజలకు, మిగిలిన ఇళ్ల పట్టాలు ఇవ్వాలన్నారు. అదే విధంగా అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులందరికీ 25 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మండల పరిధిలో పామాయిల్ ఫ్యాక్టరీని శంకుస్థాపన చేసినప్పటికీ, అది నేటికి ప్రారంభానికి నోచుకోలేదని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి వివేక్ వెంకటస్వామి స్పందించి, వెంటనే పామాయిల్ ఫ్యాక్టరీని తెరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్, మండల అధ్యక్షుడు జనార్ధన్, క్యాతనపల్లి పట్టణ అధ్యక్షుడు ఠాగూర్ ధన్ సింగ్, సీనియర్ నాయకులు ఆరుముల్ల పోశం, సంజీవ్ రావు, డివి దీక్షితులు, మల్యాల రాజమల్లు, బంగారి వేణుగోపాల్, రొడ్డ మోహన్, ప్రధాన కార్యదర్శులు కర్రావుల వినయ్, కళాధర్ రెడ్డి, వెంకటేష్, ఉపాధ్యక్షులు శనిగారపు శ్రీనివాస్, కూన్సత్ సంతోష్ రామ్, మహిళా నాయకురాలు ప్రియాంక, రజిత, సంధ్యారాణి, రజిత, రమ్య సత్యం భాయి, గాదె రాములు పాల్గొన్నారు.

# గుర్తింపు కార్డు పేరిట రైతులు మోసపోవద్దు

**జిల్లా వ్యవసాయ అధికారి భుక్యా ఛాత్రు**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం రైతుల వివరాల గుర్తింపు కార్డుల గురించి ఎలాంటి మార్గదర్శకాలు ఇవ్వలేదని, జిల్లా రైతులు ఇలాంటి తప్పుడు సమాచారాలు నమ్మి ఎటువంటి గుర్తింపు కార్డులు తీసుకొని మోసపోవద్దని జిల్లా వ్యవసాయ అధికారి భుక్యా ఛాత్రు సోమవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జరుగుతున్న రైతు వివరాల నమోదు కార్యక్రమాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని ఆన్ లైన్ సేవ కేంద్రాలు, మీ సేవా కేంద్రాల వారు రైతుల వద్ద నగదు తీసుకొని గుర్తింపు కార్డు మంజూరు చేస్తున్నారని, ఇందు కొరకు ఎలాంటి మార్గదర్శకాలు ప్రభుత్వం జారీ చేయలేదని తెలిపారు. ఇతర వివరాల కొరకు రైతులు తమ సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని సూచించారు.

# ద్రవ జీవామృతం తయారీ పై అవగాహన

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-**



మండలంలోని ఆదిల్ పేట్ గ్రామంలోని కూరగాయలు పండిస్తున్న రైతులకు జాతీయ సహజ వ్యవసాయ మిషన్ 2025 ద్వారా సహజ వ్యవసాయం మీద శిక్షణ ఇచ్చి, పంటలు పండించు విధానంపై అవగాహన కల్పించుట జరుగుతుందని, ఈ కార్యక్రమం లో భాగంగా సోమవారం ద్రవ జీవామృతం తయారీ విధానం, వాడుట ద్వారా కలుగు ప్రయోజనాలపై అవగాహన కల్పించడం జరిగిందని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎటువంటి రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడకుండా నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ, పర్యావరణాన్ని రక్షించుకుంటూ చేసే సాగు విధానాల్ని సహజ వ్యవసాయంగా పేర్కొంటారని వివరించారు. ఈ ద్రవ జీవామృతం నేలకు అందించుట వలన నేలలో సూక్ష్మ జీవుల చర్యలు పెరిగి, భూసారం అభివృద్ధి చెంది తద్వారా నాణ్యమైన పంటలు పండుతాయని, ఒక ఎకరాకు ఒక్కసారి వాడుటకు 200 లీటర్ల సామర్థ్యం గల డ్రమ్ము ఉపయోగించి, 180 లీటర్ల నీరు, 10 కిలోల నాటు ఆవు పేడ, 10 లీటర్ల నాటు ఆవు మూత్రము, రెండు కిలోల శెనగపిండి, రెండు కిలోల బెల్లము, రెండు కిలోల మంచి పుట్టమన్ను కలుపుకొని, వారం రోజులు పులియపెట్టి, వారం రోజుల తర్వాత పంటకు అందించుట వలన భూమిలో సూక్ష్మజీవుల చర్యలు పెరిగి, సేంద్రీయ కర్బన శాతం పెరిగి, పాటుగా పంటకు అందడంతో నాణ్యమైన సహజసిద్ధమైన రంగు, రుచి, నాణ్యత కలిగిన పంటను పొందవచ్చునని వివరించారు. ఈసందర్భంగా ద్రవ జీవామృతం తయారుచేసే విధానంపై ప్రత్యక్ష ప్రదర్శన పూర్వక పద్ధతితో అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఆదిల్ పేట గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులను పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుకుందాం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మట్టి గణపతులను పూజించి, పర్యావరణాన్ని కాపాడుకుందాం అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని, నీటి కాలుష్యాన్ని నియంత్రించాలని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ, పర్యావరణం పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, వివిధ రసాయనాలతో కూడిన రంగులు ఉపయోగించి తయారు చేసే గణపతి విగ్రహాల కారణంగా పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని, నిమజ్జనం తర్వాత ఎక్కువ కాలం నీటిలో కరగకుండా ఉండటం వలన నీటి కాలుష్యం జరిగి, జలచరాలకు హాని కలుగుతుందని వివరించారు. మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వయోజనులకు ఉపయోగకరంగా అక్షర వికాసం, మార్గదర్శిని

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



నిరక్షరాస్యులైన వయోజనులకు ఉల్లాస కార్యక్రమం వాచకాలు అక్షర వికాసం, మార్గదర్శిని పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన అక్షర వికాసం, మార్గదర్శిని పుస్తకాలను జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో ఉల్లాస కార్యక్రమంతో నిరక్షరాస్యులైన వయోజనులకు చదువు నేర్పించి, అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా రూపొందించిన ఉల్లాస్ కార్యక్రమం వాచకాలు అయిన అక్షర వికాసం, మార్గదర్శిని పుస్తకాలు నిరక్షరాస్య వయోజనులకు ఉపయోగకరమని తెలిపారు. చదువు మధ్యలో మానివేసిన వయోజనులకు ఓపెన్ స్కూల్ ద్వారా ఓపెన్ 10వ తరగతి, ఓపెన్ ఇంటర్మీడియట్ చదువుకొనే అవకాశం ఉందని, అర్హత గల ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో ఉల్లాస్ కార్యక్రమం విజయవంతానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్పి లు జనార్ధన్, సుమన్ లు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రులను సామరస్యంతో జరుపుకోవాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త , మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ప్రజలంతా సామరస్యంతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డిసిపి ఏ భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్, పంచాయితీ, పోలీస్, విద్యుత్ ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. వినాయక మండపాల ఏర్పాటు కొరకు పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా పొందాలని, అనుమతి పొందిన గణపతి మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్ల సమీపంలో మండపాలను నిర్మించవద్దని, రక్షణతో కూడిన వైరింగ్ వ్యవస్థను వినియోగించాలని, షార్ట్ సర్క్యూట్ లను నివారించేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇన్వర్టర్లు, జనరేటర్లను ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్త వహించాలని, విద్యుత్ సిబ్బందితో వైరింగ్ తనిఖీ చేయించుకోవాలని, ఇందు కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1912లో సంప్రదించాలని తెలిపారు. గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించి మండపం ఎత్తు, వెడల్పు, ఏర్పాటు చేసిన ప్రదేశం వివరాలను సమర్పించినట్లయితే నిమజ్జనం రోజున రూట్ మ్యాప్ రూపొందించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు.

# ర్యాగింగ్ కు పాల్పడితే క్రిమినల్ చర్యలు

**తోటి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయొద్దు**

**బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాస్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



విద్యాసంస్థల్లో ఎవరైన విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టలకు పాల్పడితే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని బెల్లంపల్లి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ స్పష్టం చేశారు. త్వరలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాబోవుతున్న తరుణంలో జిల్లాలోని బెల్లంపల్లి ఎన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ర్యాగింగ్ నియంత్రణపై సోమవారం బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు పలు సూచనలు ఇస్తూ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యా సంస్థలలో ర్యాగింగ్‌కు పాల్పడటం అనేది తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుందని, ఈ చర్యలతో విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడే విధంగా వుంటుందని తెలిపారు. ముఖ్యంగా సీనియర్ల ముసుగులో జూనియర్ విద్యార్థుల పట్ల అసాంఘిక కృత్యాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిస్తూ, విద్యాసంస్థల నుండి తొలగించడంతో పాటు ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడే విద్యార్థులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. దీనితో ర్యాగింగ్ పాల్పడిన విద్యార్థుల విద్యా, ఉద్యోగ, భవిష్యత్తు అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. ఆదే విధంగా విద్యా సంస్థల్లో ర్యాగింగ్ నియంత్రణకై యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి వుంటుందని, ఇందులో భాగంగా ప్రతి విద్యా సంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు, స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని, నూతనంగా వచ్చిన విద్యార్థుల కోసం ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ముఖ్యంగా ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలతో పాటు సెమినార్లు, వర్క్‌షాపులు నిరంతరం నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులు ఫిర్యాదు చేసేందుకుగాను 24గంటల హైల్ప్‌లైన్ నెంబర్లను విద్యాసంస్థల యాజమాన్యం అందుబాటులో వుంచాలని, విద్యార్థులు సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దన్నారు. ఎవరైన ర్యాగింగ్‌కు గురైతే తక్షణమే ప్రిన్సిపాల్, యాజమాన్యం లేదా పోలీసులకు సమచారం అందించాలని సూచించారు. ర్యాగింగ్‌కు పాల్పడం వలన విద్యా భవిష్యత్తు నాశనం అవుతుందని, ప్రతి ఒక్క విద్యార్థి గుర్తుంచుకోవాలని సూచిస్తూ, ర్యాగింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై సైతం ప్రతికూల ప్రభావం చూపుతుందని. కావున విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, విధ్యార్థులు పోలీసులు కలిసి పనిచేసిప్పుడే ర్యాగింగ్ సంస్కృతిని పూర్తిగా నిర్మూలించగలుతామని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులను ఎవరైనా అవహేళన చేసిన, అవమానంగా మాట్లాడిన, ర్యాగింగ్ చేసిన వెంటనే డయల్ 100, హెడ్ కానిస్టేబుల్ స్వప్న సెల్ నెంబర్ 8712580662, మంచిర్యాల షీ టీమ్ ఎస్ఐ హైమ సెల్ నెంబర్ 8712581092, ఇన్స్పెక్టర్ బెల్లంపల్లి వన్ టౌన్ సెల్ నెంబర్ 8712656559 నకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999